సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 20 జూలై 2024 పేజీలు 10

ప్రభుత్వ పాఠశాలలను,

# మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దాలి



## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ప్రభుత్వ పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దాలని,పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని, మొక్కలను ట్రీమ్‌చేసి పాఠశాలను అందంగా తీరిద్దిదిద్దాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం లంగర్‌హౌజ్‌ఖ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో చేపట్టిన వాటర్ ట్యాంక్,డ్రైనేజీ,ఎలక్ట్రికల్ పనులను, నల్లాలను ఓపెన్‌చేసి నీరు సక్రమంగా వస్తున్నాయో,లేదో పరిశీలించారు. పాఠ శాల ఆవరణలో నీరు నిల్వ ఉండకుండా చదును చేసి,టాయిల్స్ ఏర్పాటు చేయం ల్సిందిగా ఆదేశించారు. పాఠశాల హాజరు రిజిస్టర్‌ను ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి,డిప్యూటీ ఈ.ఓ. సిహెచ్.రమణరావు,డిప్యూటీ ఐ.ఓ.ఎస్. మక్బూల్ హుస్సేన్,హెచ్‌మాస్టర్ ఉమారాణి,ఏ.ఈ. ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాలకు సంబంధించిన చెక్కులు పెండింగ్‌లో ఉండరాదు

### జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: బోనాల ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ఆదేశాలతో అన్ని శాఖల అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో, భక్తిశ్రద్ధలతో ఘనంగా ఉత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆషాడ మాస బోనాల దశాబ్ది ఉత్సవాల ఉమ్మడి దేవాలయాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ,సంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తున్నట్లు ఆయన చెప్పారు. భక్తులకు ఏక్కడ కూడ ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆలోచనలతో దేవాలయ కమిటీల సహకారం కోరుతున్నామన్నారు. జూలై,21న ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు,28న లాల్ దర్వాజా సింహవాహినీ బోనాలు, తర్వాత రంగం, భవిష్యవాణి ,ఏనుగు ద్వారా అంబారీ ఊరేగింపు అన్ని కార్యక్రమాలు సజావుగా జరగాలన్నారు. గత ఏడాదికంటే

మిగతా 2లో

చెరువుల్లో మురుగు నీరు చేరకుండా

# చర్యలు చేపట్టాలి

## జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : చెరువులు, కుంటలు శుద్ధ జలాలలో నిండాలే తప్ప మురుగు నీటితో కాదని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి అన్నారు. డ్రైనేజీల మురుగు నీరు చెరువుల లోకి వెళ్లకుండా పటిష్టమైన నియంత్రణ చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని చందానగర్ , శేరిలింగంపల్లి సర్కిళలో మల్కం చెరువు, పటేల్ చెరువు, మియాపూర్ చెరువు, గంగారం పెద్ద చెరువు, ఖాయిదమ్మ కుంటలను శుక్రవారం జోనల్ కమీషనర్

మిగతా 2లో



కాంగ్రెస్ ప్రభుత్వం చేసేది చారెడంత...?

# చెప్పేది బారెడంత...?

## ఎటువంటి నిబంధనలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి : ఎమ్మెల్యే వివేకానంద్

కొంపల్లి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం చేసేది చారెడంత...? చెప్పేది బారెడంత... అని రైతులందరికీ ఎటువంటి నిబంధనలు లేకుండా రుణమాఫీ చేయాలని ఎమ్మెల్యే వివేకానంద డిమాండ్ చేశారు. శుక్రవారం బిఆర్ఎస్ భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు కె.పి.వివేకానంద్, పల్లా రాజేశ్వర్ రెడ్డిలు రైతు రుణమాఫీపై, ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిన్న సంబరాల పేరుతో ప్రజల్లో అపోహలు సృాష్టించే ప్రయత్నం చేస్తున్నారని, అసలు ప్రభుత్వం సంబురాలు ఎందుకు

మిగతా 2లో



# ఎన్ఐఐఎంహెచ్‌లో రెండు రోజుల మాన్యుస్క్రిప్టలజీ శిక్షణా కార్యక్రమం



హైదరాబాద్, మేజర్ న్యూస్: హైదరాబాద్లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్లో రెండు రోజుల మాన్యుస్క్రిప్టజీ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్, హైదరాబాద్, మాన్యుస్క్రిప్టజీపై జులై 19, 20 జూలై రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. వైద్య మాన్యుస్క్రిప్టను సులభంగా అనువదించడానికి స్కాలర్స్ లకు వీలుగా భారతదేశంలోని వివిధ స్క్రిప్ట గురించి జ్ఞానాన్ని అందించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా, న్యూ ఢిల్లీలోని సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేదిక్ సైన్సెస్ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ వైద్య రబీనారాయణ ఆచార్య, ఇతర ప్రముఖులు ప్రారంభించారు. హైదరాబాద్లోని ఎన్ఐఐఎంహెచ్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి .పి ప్రసాద్ స్వాగత ఉపన్యాసం చేస్తూ సాహిత్య పరిశోధన రంగంలో ఎన్ఐఐఎమ్హెచ్ చేపడుతున్న కార్యకలాపాలు విజయాలను సంక్షిప్తంగా పరిచయం చేశారు. ప్రొఫెసర్ వైద్య రబీనారాయణ్ ఆచార్య భారతదేశంలోని వైద్య మాన్యుస్క్రిప్ట సేకరణ, అనువాద ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. శాస్త్రీయ సమాజం కోసం సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేద సైన్సెస్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్లో ఈ దిశలో చేపట్టిన పనిని కూడా హైలైట్ చేశారు.వివిధ సంస్థలు విభాగాలలో మాన్యుస్క్రిప్ట పరిరక్షణ, అనువాదంలో తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు కౌన్సిల్ తన సహాయాన్ని అందజేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రారంభ సెషన్లో హైదరాబాద్లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఐసిఎం ఆర్) లోని సైంటిస్ట్ ఇ/డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు జె, హైదరాబాద్లోని తెలంగాణ ప్రభుత్వ ఓరియంటల్ మాన్యుస్క్రిప్టు లైబ్రరీ, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ సుబ్బారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ షహజాది సుల్తానా, ప్రభుత్వం నిజామియా టిబ్బి కాలేజ్, చార్మినార్, హైదరాబాద్, ప్రొఫెసర్ డాక్టర్ కె. నిష్టేశ్వర్, విభాగాధిపతి (రిటైర్డ్,), ద్రవ్యగుణ విభాగం, గుజరాత్ ఆయుర్వేద విశ్వవిద్యాలయం, జామ్నగర్, గుజరాత్ భారతదేశం నలుమూలల నుండి విద్వాంసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్ లైబ్రరీ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ హైదరాబాద్లో ముద్రించబడిన యునాని మెడికల్మాన్యుస్క్రిప్ట వివరణాత్మక కేటలాగ్, సిసిఆర్ఎఎస్ ప్రచురించిన జ్వరద్విశతిలను ప్రముఖులు విడుదల చేశారు. హైదరాబాద్లోని ఎన్ఐఐఎంహెచ్ లోని రీసెర్చ్ ఆఫీసర్ (ఆయుర్వేదం) డాక్టర్ వి శ్రీదేవి కార్యక్రమానికి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీశ్రీశ్రీలక్ష్మణేశ్వర స్వామి ఆలయ,,, నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం

## చైర్మన్‌గా మారెడ్డి దామోదర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ నగరంలో చారిత్రాత్మకమైన శ్రీశ్రీశ్రీ లక్ష్మణేశ్వర స్వామి ఆలయం నూతన పాలకమండలి చైర్మన్ గా మా రెడ్డి దామోదర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ నూతన పాలకమండలిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పాలకమండలి సభ్యులుగా దామోదర్ రెడ్డి.. ఎస్ సత్యనారాయణ ...పోతుగంటి రమేష్ కుమార్.. ఎర్రోజు బాలా చారి.. గోశిక తిరుపతయ్య రాజ్యలక్ష్మి లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఉదయం దేవాదాయ శాఖ ఇన్ స్పెక్టర్ సురేందర్ ఆలయ కార్య నిర్వాహక అధికారి సత్యనారాయణలు నూతన పాలక మండలి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నిర్వహించిన ఎన్నికల్లో మా రెడ్డి దామోదర్ రెడ్డి పాలకమండలి చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ ఎం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పురాతన ప్రాశస్త్యమైన శ్రీ లక్ష్మీ శ్వర ఆలయం ప్రత్యేకతను పవిత్రతను కాపాడటానికి శాయశక్తుల కృాషి చేస్తానని తెలిపారు. కాశీ తర్వాత దక్షిణ భారతదేశం మొత్తంలో శివలింగాకారంలో నిర్మితమైన ప్రత్యేక ఆలయంగా గుర్తింపు పొందింది అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో ఆలయానికి అనుబంధంగా కళ్యాణ మండపం నిర్మాణం పనులు సాధ్యమైనంత తొందరగా ప్రారంభించేందుకు పాలకమండలి సభ్యుల సహకారంతో ప్రయత్నం చేస్తానని ప్రకటించారు. నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి విశేష భక్తులు కళ్యాణ మండపం ట్రస్ట్ చైర్మన్ శ్రీమాన్ కొల్లోజు శ్రీనివాసా చారి.. శ్రీ మలయాళ స్వామి ఆశ్రమ ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ సరాబు విశ్వేశ్వరయ్య గుప్తా. ఆచార్య సోమనాథ రావు.. లాల్ దర్వాజా మహంకాళి ఆలయ కమిటీ ప్రతినిధి బద్రీనాథ్ గౌడ్ ..కాంగ్రెస్ నాయకులు ..పి రాజు యాదవ్ . బోయ నగేష్. మోహన్ రెడ్డి.. వీరారెడ్డి .. వెంకటేష్.. తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతన పాలకమండలి సభ్యులను పుర ప్రముఖులు ఘనంగా సన్మానించారు. శ్రీమద్ భగవద్గీత జ్ఞాన సభ సభ్యులు ఈ సందర్భంగా నూతన పాలకమండలి ప్రతినిధులను ఆశీర్వదించారు. మొదట ఆలయ కమిటీ పూర్వ చైర్మన్ అన్నారావ్ కులకర్ణి మృాఎతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

# మదర్సాబులా కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి 19వ డివిజన్ పరిధిలో బాచుపల్లి ప్రాంత గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శుక్రవారం మదర్సాబులా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం సోదరులు, ప్రజాప్రతినిధులతో కలిసి షడ్డు ప్రారంభించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, స్థానిక డివిజన్ కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, బాచుపల్లి గ్రామ పెద్దలు, సీనియర్ నాయకులు,ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులకు, అధికారులకు కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ సూచించారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధి శంభీపూర్ లోని అమ్మవార్ల ఆలయం వద్ద ఆదివారం బోనాల పండుగ ఉన్నందున ఏర్పాట్లను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ సభ్యులు అధికారులు మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో బోనాల ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాలకు సంబంధించిన చెక్కులు పెండింగ్‌లో ఉండరాదు

**మొదటి పేజి తరువాయి :** ఈసారి దేవాలయాలకు 10శాతం నిధులను అదనంగా కేటాయించి,చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 24 నియోజకవర్గాల్లో చెక్కుల పంపిణీ పూర్తి అయిందని, కార్వాన్ మిగిలిందని, నియోజకవర్గాలవారిగా చెక్కుల పంపిణీ జరుగుతుందన్నారు. అమ్మవారి యాత్రకు రూపావతి అనే ఏనుగు వచ్చిందని,అమ్మవారి ఆశీర్వంతో ఏనుగు సేవలు కూడా తీసుకోవాలన్నారు. చెక్కులు రానివారికి ఆర్డీవో,మండల తహసిల్దార్,ఇతర అధికారులు శుక్రవారం సాయంత్రంలోపు హైదరాబాద్ జిల్లాకు సంబంధించిన అన్ని పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,అదనపు కలెక్టర్ వెంకటాచారి,దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ బాలాజీ,రామకృష్ణ దేవాలయాల కమిటీ చైర్మన్‌లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేసేది చారెడంత...?

# చెప్పేది బారెడంత...?

**మొదటి పేజి తరువాయి :** చేసుకుంటుందో ప్రజలకు చెప్పాలని డిసెంబర్ చేసారు. 9 లోపు రుణమాఫీ చేస్తామని చెప్పి మాట తప్పినందుకా...? నిబంధనల పేరుతో అందరికీ రుణమాఫీ కాకుండా కొందరికే రుణమాఫీ చేస్తూ మాట నిలబెట్టుకోనందుకా...? అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని, ఎన్నికలకు ముందు ఎటువంటి నిబంధనలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పి నేడు రేషన్ కార్డు లేని వారికి, ఇన్కమ్ టాక్స్ కట్టేవారికి, ప్రభుత్వ ఉద్యోగులకు రైతు రుణమాఫీ చేయకుండానే గతంలో ఎప్పుడూ లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వమే రుణమాఫీ చేస్తుందని ప్రకటన ద్వారా ప్రచారం చేస్తూ నమ్మబలుకుతూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బౌరాంపేట్ సహకార బ్యాంక్ లో 632 మంది రైతులు రుణాలు తీసుకుంటే అందులో సుమారు 500 మంది పైచిలుకు రైతులు రేషన్ కార్డును కలిగి ఉన్నారని కానీ కేవలం 11 మంది రైతులకు రుణమాఫీ చేశారని, అదేవిధంగా దూలపల్లి వ్యవసాయ బ్యాంకులో 100 మంది అర్హులైన రైతులు ఉంటే కేవలం 50 మందికి మాత్రమే రుణమాఫీ చేశారని మిగతా వారికి ఎప్పుడు రుణమాఫీ చేస్తారో ప్రభుత్వం తెలియజేయాలన్నారు. ఈ రైతు రుణమాఫీ చేసే విధానం చూస్తుంటే తూతూ మంత్రంగా రైతు రుణమాఫీ చేస్తున్నారే తప్పా రుణమాఫీలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు రుణమాఫీపై ప్రభుత్వ ప్రకటనలపై మాట్లాడుతూ ఇది ఎవరు జాగీర్ అని అన్నారు. మరి నేడు కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ పై ఇస్తున్న ప్రకటనలు, చేస్తున్న ప్రచారం, పెడుతున్న ఖర్చు ఎవరిది...? ఏ కిస్కా జాగీర్, ఏ కిస్కా బాప్, దాదాకా జాగీర్...? అంటూ ప్రశ్నించారు. రూపాయి, రూపాయి కూడపెడుతున్నామంటూ డిప్యూటీ సీఎం భట్టి ఒక వైపు చెప్పుకుంటూ, మరోవైపు ఇలా ప్రకటనల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టడంలో అర్థం ఏంటి...? ఈ ప్రశ్నలకు ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికలు అయిపోయాయి. ప్రజలను పరిపాలించేందుకు మీకు ఐదు సంవత్సరాలు అధికారం ఇచ్చారు. ప్రజలు మీకు ఇచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకొని ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 13 హామీలన్ని అమలయ్యే వరకు మిమ్మల్ని వదలమని అన్నారు.

## చెరువుల్లో మురుగు నీరు చేరకుండా

# చర్యలు చేపట్టాలి

**మొదటి పేజి తరువాయి :** అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఖాజాగూడ, గచ్చిబౌలి, లింగంపల్లి ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను ఆయన తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగు నీరు చెరువుల్లోకి చేరకుండా డైవర్షన్ ఛానళ్ల ద్వారా డైనేజీలలోకి మళ్లించాలని, అందుకు సంబంధించిన సమగ్ర నిర్మాణాలను చేపట్టాలని ఆదేశించారు. పరిశుభ్రమైన నీరు చెరువులలోకి చేరేలా తూములు, ఛానళ్లను నిర్మించాలన్నారు. చెరువులలో పేరుకుంటున్న గుర్రపు డెక్కను తొలగించాలని, దోమల వ్యాప్తి నివారణకు చర్యలు చేపట్టాలని జడ్సీ ఉపేందర్రెడ్డి పేర్కొన్నారు. చెరువు పరిసరాల నివాసితులను భాగస్వాములను చేస్తూ దోమల నివారణ బాల్స్ను వారితో వేయించాలన్నారు. పరివాహక ప్రజలు వ్యర్థాలు చెరువులలో వెయ్యవద్దని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే దోమల వ్యాప్తి జరదన్నారు. విలువైన చెరువు స్థలాలు కబ్జాకు గురికాకుండా నోడల్ అధికారులు అనునిత్యం పర్యవేక్షణ చేపట్టాలని జడ్సీ ఆదేశించారు. పారిశుద్ధ్య పనులలో మరింత పురోగతి నెలకొనాలని, వ్యర్థాలను ఎప్పటికపుడు తరలించాలని జడ్సీ ఉపేందర్రెడ్డి పేర్కొన్నారు. ఆయన వెంట ఏసీ లేక్స్ శివకుమార్ నాయుడు, డీసీలు వంశీకృాఎష్ణ, రజనీకాంతడ్డి, ఇంజినీరింగ్, పారిశుద్ధ్య విభాగం, ఇరిగేషన్ అధికారులున్నారు.

# సిల్క్ ఆఫ్ ఇండియా హ్యాండ్లూమ్ ఎక్స్‌పోను ప్రారంభించిన నటి రాశి



హైదరాబాద్ మేజర్ న్యూస్: బెంగాల్ హండ్లూమ్ ఆర్ట్ ఆధ్వర్యం లో నిర్వహించబడుతున్న సిల్క్ ఆఫ్ ఇండియా హ్యాండ్లూమ్ ఎక్స్‌పో 2024, శ్రీనగర్ కాలనీ లోని శ్రీ సత్య నిగమాగమం లో సినీనటి రాశితో పాటు ఆర్గనైజర్ సోమనాథ్, అభిజిత్ లు కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ నెల 19 నుంచి 25 వరకు కొనసాగుతున్న. ఈ సిల్క్ ఆఫ్ ఇండియా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ లాంచ్‌లో పాల్గొనడం గొప్ప గౌరవం మరియు ఆనందంగా ఉంది. మన దేశానికి వస్త్ర ఉత్పత్తిలో సుదీర్ఘమైన మరియు విశిష్టమైన చరిత్ర ఉంది, మన సాంస్కృతిక ఫాబ్రిక్‌లో చేనేత నేత ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. మన కళాకారులు నేసిన ప్రతి దారం సంప్రదాయం, నైపుణ్యం మరియు అంకితభావాన్ని చెబుతుంది. తరతరాలుగా ఈ పురాతన పద్ధతులను భద్రపరిచిన మన హస్తకళాకారుల శాశ్వత వారసత్వానికి ఇది నిదర్శనం అని రాశి అన్నారు. బెంగాల్ హ్యాండ్లూమ్ ఆర్ట్ ఎగ్జిబిషన్ నిర్వహించే సిల్క్ ఆఫ్ ఇండియా ప్రాంతం అంతటా 50 మాస్టర్ వీవర్ల నుండి చేతితో నేసిన వస్త్రాలు మరియు సాంప్రదాయ చేతిపనుల అసాధారణ ప్రదర్శనతో సందర్శకులను అబ్బురపరిచేలా ఏర్పాటు చేయబడింది. చీరలు, స్కార్ఫ్‌లు, బట్టలు, గృహ వస్త్రాలు మరియు మరిన్నింటితో సహా అనేక రకాల చేనేత ఉత్పత్తులను అన్వేషించండి, ఇవన్నీ సాంప్రదాయ పద్ధతులను ఉపయోగించి నైపుణ్యం కలిగిన నేత కార్మికులు రూపొందించారు, జూలై 25 వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుంది అని సోమనథ్ తెలిపారు మా ప్రతిభావంతులైన నేత కార్మికులను ప్రోత్సహించడానికి మరియు మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించిన



సిల్క్ ఆఫ్ ఇండియా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించడం మాకు చాలా ఆనందంగా ఉంది, ఈ ఎగ్జిబిషన్ చేనేత వస్త్రాల అందం మరియు ప్రాముఖ్యతను అభినందించడానికి మరియు వారి వారసత్వం కొనసాగుతుందని నిర్ధారించుకోవడానికి సమాజానికి ఒక అవకాశం అన్నారు అభిజిత్. బనారసి చీర, భాగల్‌పురి సిల్క్, బెంగుళూరు సిల్క్, చెన్నై సిల్క్, మైసూర్ సిల్క్, ధర్మవరం, పోచంపల్లి, జమ్దానీ, లెనిన్ కాటన్, టస్సార్, విష్ణుపురి సిల్క్, డ్రెస్ మెటీరియల్, చందేరి, ఆభరణాలు మొదలైన వాటిలో తమ కళను ప్రదర్శిస్తున్నారు.

# బదిలీపై వెళ్తున్న డా. ప్రసన్నలక్ష్మికి ఆవేదనాభరిత వీడ్కోలు

## సిబ్బంది, స్థానికులు శాలువాలతో సత్కారం



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ ఆసుపత్రిలో పది సంవత్సరాలు డాక్టర్ గా ప్రజలకు సేవలందించి మంచి పేరు తెచ్చుకున్న డాక్టర్ ప్రసన్న లక్ష్మి కొడంగల్ కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా సిబ్బంది, స్థానికులు ఆమెకు షాలువాలతో సత్కరించి శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆల్వాల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమె ఒక డాక్టర్ గానే కాక, సిబ్బంది పట్ల ఒక కుటుంబ పెద్దలా, ఆసుపత్రి కీ వచ్చిన రోగులపట్ల ఒక ఆత్మీయురాలిగా వ్యవహరిస్తూ సిబ్బంది అందరికి కుటుంబ సభ్యురాలిగా, అందరిని మర్యాద పూర్వకంగా పలకరిస్తూ విసిష్ట సేవలందించారని కొనియాడారు. ఏ ఉద్యోగి కయినా బదిలీలు తప్పవని కానీ అందరికి ఆప్తురాలిగా ఉన్న మేడం బదిలీపై వెళ్తుండటం భాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో డాక్టర్ అనగ్, రేడియాలోజిస్ట్ డాక్టర్ సంధ్య, వీరయ్య, అరుణ, మరియారాణి, అబ్రహం, జగన్, శ్రీకాంత్, మనోహర్, రాహుల్, సురేందర్ రెడ్డి, చెట్ల లక్ష్మణ్, కన్నా గౌడ్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ ఆలోచన దుర్మార్గం

**- పార్లమెంట్ బ్యాంకుల ప్రైవేటీకరణ బిల్లు పెడితే దేశవ్యాప్తం ఉద్యమం తప్పదు - దేశ ప్రగతి, ఆర్థికాభివృద్ధి, ప్రజా ప్రయోజనాల కోసం బ్యాంకులను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలి - అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం (ఎఐబిఇఎ) జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు**

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రభుత్వ రంగ బ్యాంకులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు పన్నడం దుర్మార్గమని ఆలిండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎఐబిఇఎ) జాతీయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య (ఎపిటిబిఇఎఫ్) ప్రధాన కార్యదర్శి బి.ఎస్.రాంబాబు విమర్శించారు. బ్యాంకు ఉద్యోగులు, దేశ ప్రజలు వ్యతిరేకిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల ప్రైవేటీకరణ బిల్లును పార్లమెంట్ ప్రవేశపెడితే దేశవ్యాప్తం ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు. దేశ ప్రగతి, ఆర్థికాభివృద్ధి, ప్రజా ప్రయోజనాల కోసం బ్యాంకులను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.

బ్యాంకుల జాతీయకరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం 6 గంటలకు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య (ఎపిటిబిఇఎఫ్) ఆధ్వర్యంలో సచివాలయం యూనియన్ బ్యాంకు శాఖ నుంచి నెక్లెస్ రోడ్ ఇందిరాగాంధీ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు.

వివిధ బ్యాంకులకు చెందిన వందల మంది ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వరంగ బ్యాంకింగ్ వ్యవస్థను పరిరక్షించాలని, బ్యాంకుల ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించుకోవాలని వారు ప్లకార్డులు చేతబూని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బి.ఎస్.రాంబాబు మాట్లాడుతూ గతంలో 26 ప్రభుత్వ రంగ బ్యాంకులు ఉండగా ప్రస్తుతం అవి 12కు తగ్గడం విచారకరమన్నారు. దేశ ప్రజల మధ్య ఉన్న ఆర్థిక అసమానతలను తొలగించడంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు గణనీయమైన పాత్రను పోషిస్తున్నాయన్నారు. గతంలో కేవలం లక్ష కోట్ల రూపాయల రుణాలను అందించిన ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రస్తుతం దాదాపు రూ.25 లక్షల కోట్ల రుణ సదుపాయాన్ని కల్పించి ప్రజల ఆర్థిక అవసరాలను తీరుస్తుండడం గర్వకారణమన్నారు. వందలాది ఏళ్లుగా కేవలం వ్యాపారవేత్తలకు వారి ఆర్థిక, వ్యాపార అవసరాలకు ఉపయోగపడే విధంగా ఉన్న బ్యాంకులను దేశ ప్రగతి, ఆర్థికాభివృద్ధి కోసం, ప్రజలకు ఉపయోగపడే విధంగా అప్పటి ప్రధాని



ఇందిరాగాంధీ జాతీయకరణ చేశారని గుర్తు చేశారు. బ్యాంకుల జాతీయకరణను ప్రైవేటురంగ పెట్టుబడిదారులు వ్యతిరేకించి సుప్రీంకోర్టుకు వెళ్ళి అడ్డుకున్నప్పటికీ, వామపక్ష, ప్రగతిశీల పార్టీలు, శక్తుల మద్దతు, పోరాటాలతో ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయకరణను ముందుకు తీసుకెళ్ళారని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజలు బిజెపిని తక్కువ స్థానాల్లో గెలిపించినప్పటికీ ప్రధాని మోదీ దేశ ఆర్థిక వ్యవస్థలో, ప్రజల ఆర్థిక అవసరాలలో క్రియాశీలపాత్ర పోషిస్తున్న ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరించేందుకు ప్రయత్నాలు చేస్తుండం గర్హనీయమన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రైవేటు బ్యాంకులను కూడా జాతీయం చేసి ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎపిటిబిఇఎఫ్ అధ్యక్షులు టి. రవీంద్రనాథ్ మాట్లాడుతూ బ్యాంకుల జాతీయకరణ చేసిన రోజు దేశ ఆర్థిక చరిత్రలో ముఖ్యమైన రోజని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యానంతరం బ్యాంకుల జాతీయకరణ వల్ల అనేక మంది చిన్న వ్యాపారులకు ఆర్థిక ఊతం లభించి వారి జీవితాల్లో మార్పు వచ్చిందన్నారు. ప్రస్తుతం దేశంలో కుప్పలు తెప్పలుగా వెలుస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ బ్యాంకులు ప్రజలను మోసం చేస్తూ వారి కష్టార్జితమైన డబ్బును లూటీ చేస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిటిబిఇఎఫ్ సంయుక్త ప్రధాన కార్యదర్శి పి.వి. కృష్ణ రావు, ఉప ప్రధాన కార్యదర్శి సమద్ ఖాన్, బ్యాంక్స్ రిటైరీస్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్..

**సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడానికి, రైతులను బలోపేతం చేయడానికి బూమిత్రతో వ్యూహాత్మక భాగస్వామ్యం**

సోమాజిగూడ/మేజర్ న్యూస్: దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో బ్రాండెడ్ మరియు అన్ బ్రాండెడ్ బాస్మతి మరియు బాస్మతీయేతర బియ్యం మరియు ఇతర ఉత్పత్తుల తయారీ, ట్రేడింగ్, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్ వ్యాపారంలో నిమగ్నమైన సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ బూమిత్ర ఓ2సి టెక్ ఇండియాతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. స్థిరమైన వ్యవసాయ పద్ధతులను విప్లవాత్మకంగా మార్చడానికి. ఈ ల్యాండ్‌మార్క్ ఒప్పందం ఉత్పాదకతను పెంచడం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం మరియు సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్‌తో అనుబంధించబడిన 45,000 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ది17,000ం రైతులకు కార్బన్ క్రెడిట్‌లను విక్రయించడం ద్వారా ఆదాయాన్ని సంపాదించడం కూడా లక్ష్యంగా పెట్టుకుందనీ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం సుస్థిర వ్యవసాయం వైపు గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. మట్టి కార్బన్ మార్కెట్‌లో అగ్రగామిగా ఉన్న బూమిత్ర, సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్‌తో అనుబంధించబడిన రైతులకు పునరుత్పత్తి వ్యవసాయ పద్ధతులను అవలంబించడంలో సహాయపడటానికి తన నైపుణ్యాన్ని తీసుకువస్తుంది. స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా, ఉత్పాదకతను పెంపొందించడం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, కార్బన్ పాదముద్రను తగ్గించడం మరియు రైతులకు అదనపు ఆదాయాన్ని అందించడం ఈ చొరవ లక్ష్యం. రైతులు మరియు సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ %+ఎ+% తగ్గింపు కార్యక్రమాల ద్వారా ఉత్పత్తి చేయబడిన కార్బన్ క్రెడిట్ల విక్రయం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందుతాయి. ఈ భాగస్వామ్యం సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ మరియు బూమిత్రాతో పర్యావరణ సుస్థిరత, రైతుల ఆర్థిక సాధికారత మరియు భారతదేశంలో పునరుత్పత్తి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం యొక్క ఉమ్మడి నిబద్ధతను చాటుతుందని అన్నారు.

# దాతలు ఆదుకోండి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :పలు వేదికలపై జంట నగరాలలోనే కాకుండా దేశ రాజధాని ఢిల్లీ లో సైతం తన గాన మాధుర్యం తో తెలుగు శ్రోతలను గత రెండున్నర దశాబ్దాలుగా అలరిస్తున్న సాయి పావని భర్త ఎల్లోరా సురేష్ చిన్న వయస్సు లోనే గుండె పోటుతో బ్రెయిన్ స్ట్రోక్ తో కొమా లోకి వెళ్ళారు. గత కొన్ని నెలలుగా ఖైరతాబాద్ లోని వాసవి హాస్పటల్ లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు కుటుంబ సభ్యులే ఖర్చులు భరిస్తూ వచ్చారు అయన పూర్తి గా కోలుకోవటానికి పది లక్షల పైగా ఖర్చు అవుతుందని వైద్యులు అంటున్నారు వారికి ఇద్దరూ కుమార్తెలు చదువుకుంటున్నారు. మానవతా దృక్పథం తో దాతలు సహాయం చేయాలని సాయి పావని కోరుతున్నారు దాతలు సెల్ 9441675680 ద్వారా సంప్రదించాలని అభ్యర్థించారు.

# హబ్సిగూడలో రామేశ్వరీ సిల్క్స్‌ను ప్రారంభించిన ఈటల రాజేందర్



హైదరాబాద్, మేజర్ న్యూస్: హబ్సిగూడలో ని స్ట్రీట్ నెంబర్ 8 లో నూతనంగా ఏర్పాటు చేసిన రామేశ్వరీ సిల్క్స్ ను మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుల ఈటెల రాజేందర్ ప్రారంభించారు. ఈటెల తో పాటు మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జీ పరమేశ్వర్ రెడ్డి, బిజెపి హబ్సిగూడ డివిజన్ ఇన్ చార్జీ మరినేని ఫణింద్ర, హిబ్సిగూడ డివిజన్ బిజెపి కార్పోరేటర్ చేతన హరీష్ లు కూడా హాజరయ్యారు. మాజీ శాసనసభ్యులు సుభాష్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ మన్నికైన ఉత్పత్తులను అందించినప్పుడే వినియోగ దారుల మన్న లను చూడ కోరుతారని ఆయన అన్నారు నిర్వాహకులు మాటేటి దుర్గం ప్రకాష్ మరియు సునీత, మాటేటి సాయి కుమార్, ఉమా మహేశ్వరి లు మాట్లాడుతూ సిల్క్ వస్త్ర ఉత్పత్తుల రంగంలో అనుభవం ఉన్న తాము హౌజ్ ఆఫ్ వెడ్డింగ్ కలెక్షన్ కాన్సెప్ట్ తో ఏర్పాటు చేసిన రామేశ్వరీ సిల్క్స్ లో పట్టు, బ్రేడల్, కంచిపట్టు, పోచంపల్లి , ఉప్పాడ, గద్వాల్ లతోపాటు లెహంగాస్, కుర్తీ అండ్ మెటీరియల్, డిజైనర్ శారీస్ వస్త్ర ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని వివరించారు.

# ఆస్తి కోసం బంధువుతో కలసి కన్న కొడుకు దాడి

- కొడుకు, కోడలు, సాదా నర్సింహా రెడ్డి నుండి ప్రాణహాని ఉంది
- మాజీ మంత్రి మల్లారెడ్డి సమక్షంలోనే దాడి చేసి చితక బాదారు
- రక్షణ కల్పించాలని డీజీపీకి బాధితుడు కల్లెం నర్సింహా రెడ్డి విజ్ఞప్తి



హిమాయత్నగర్, ప్రజాతంత్ర, జూలై 19 : ఆస్తి కోసం కన్న కొడుకే ఓ వృాఎద్ధ తండ్రిపై దాడి చేయించాడు. తన కొడుకు కోడలు, వారి బంధువుల నుండి ప్రాణ హాని ఉందని, రక్షణ కల్పించాలని బాధిత తండ్రి కల్లెం నర్సింహా రెడ్డి తెలంగాణ రాష్ట్ర డిజిపిని కలిసి వేడుకున్నాడు. దోమలగూడకి చెందిన కల్లెం నర్సింహా కొడుకు చంద్ర శేఖర్ రెడ్డి, కోడలు పద్మలతలు ఆస్తి కోసం ఆమె బావ అయిన కొంపల్లికి చెందిన ఎస్.వి.ఆర్ గార్డెన్స్ యజమాని సాదా నర్సింహారెడ్డితో తనపై దాడి చేయించాడని బాధితు తండ్రి పిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు శుక్రవారం బషీర్ బాగ్ లో అయన మాట్లాడుతూ.. మాజీ మంత్రి మల్లారెడ్డి ప్రొద్భలంతో, అండతో ఆదివారం సాదా నర్సింహా రెడ్డి కుటుంబ గెట్ టూ గెదర్ ఉందని తనను పిలిపించి.. మల్లారెడ్డితో పాటు మరో పది మంది పెద్దల సమక్షంలో తనపై తీవ్ర పదజాలంతో దుర్భాదలడుతూ తలపై దాడి చేసి చితక బాదాడని తెలిపాడు. దీంతో తాను రెండు రోజులు అపోలో హాస్పిటల్లో చికిత్స పొందానని చెప్పారు. తన కొడుకు కోడలు ఆస్తి కోసం తాను ఇస్తానని చెప్పినా కూడా వినకుండా ఆకారణంగా దాడి చేసి బెదిరించాడని చెప్పారు. తనకు తన కొడుకు, కోడలు, సాదా నర్సింహారెడ్డిల నుండి ప్రాణహాని ఉందని తనకు రక్షణ కల్పించేలా పోలీసులు, ప్రభుత్వం చర్యలు తీసుకొని న్యాయం చేయాలని వేడుకున్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి : శ్యామల భాస్కర్ రెడ్డి



కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని ఆల్విన్ కాలనీ పేజ్ 2లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆషాడ మాసం సందర్భంగా శాఖంభరీ దేవి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ భ్రమరాంబ మాతకు వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలతో శాకంబరీ దేవిగా అలంకరించి ప్రత్యేక వూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త శ్యామల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు అఖిలేశ్వర శర్మ వేదమంత్రాల సాక్షిగా మంగళ వాయిద్యాలతో అమ్మవారికి ప్రత్యేక వూజలు, గణపతి వూజ, చండీ హోమం, సామూహిక కుంకుమార్చనలు కన్నుల పండుగ నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక వూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. శాకాంబరిదేవుని దర్శించుకోవడం ద్వారా తన ధాన్య సిరిసంపదలను పొంది ఎటువంటి కరువు కటాక్షాలు లేకుండా సుఖంగా జీవించగలుగుతామని ఆలయ ప్రధాన చెక్కులు అఖిలేశ్వర శర్మ తెలిపారు. అమ్మవారికి అలంకరించిన కూరగాయలతో మహా ప్రసాదం తయారుచేసి శనివారం మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త శ్యామల భాస్కర్ రెడ్డి తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు.


## హరీష్ రావు రాజీనామా చేయాలి : కొప్పిశెట్టి దినేష్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్: ఇచ్చిన మాట కోసం కట్టుబడి ఉండే పార్టీ ఈ దేశంలో ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయే అని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల రుణమాఫీ పంద్రాగస్టులోవు చేస్తుందని తన ఎమ్మెల్యే పదవికి చేస్తానన్నా మాటను గుర్తు చేసి అందుకు సిద్ధంగా ఉండాలన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థులను రెచ్చగొట్టి వాళ్ళ ప్రాణాలు పోవడానికి కారణం ఈ హరీష్ రావు కాదా అని ప్రశ్నించారు. 100 రూపాయలు పెట్టి పెట్రోల్ కొని తెచ్చుకున్న హరీష్ రావుకు ఒక రూపాయి పెట్టి అగ్గిపెట్టె కొని చెచ్చుకోవడం ఎలా గుర్తు లేదు అని ఎద్దేవా చేశారు. మరి ఈసారి కూడా ఈ అగ్గిపెట్ట మచ్చుకు 10 పెట్టి పెన్ను కొనుక్కుంటాడో లేదో, లేదంటే మా కాంగ్రెస్ కార్యకర్తలే హరీష్ రావుకు పెన్నులు ఇప్పించి పంపిస్తారని రాజీనామా చేయడానికి హరీష్ రావు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు.

## కత్తి పద్మారావు జన్మదినోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ

వనస్థలిపురం,మేజర్న్యూస్ః దలితోద్యమ నిర్మాత, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ కత్తి పద్మారావు 71వ జన్మదినోత్సవ సభ పోస్టర్ ను కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గోరటి వెంకన్న ఆవిష్కరించారు. శుక్రవారం వనస్థలిపురంలో జరిగిన ఈ కార్యక్రమంలో గోరటి వెంకన్న మాట్లాడుతూ పద్మారావు జన్మ దినోత్సవాన్ని కుల నిర్మూలనా దినోత్సవంగా జరుపుకోవడం అందరికీ ఆదర్శనీయమన్నారు. ప్రొఫెసర్ కోయి కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ జూలై 27వ తేదీ గుంటూరు జిల్లా పొన్నూరు లుంబిని వనంలో జరిగే పద్మారావు జన్మదినోత్సవంలో ఆ స్పృశుని యుద్ధ గాథ, భారత దేశ చరిత్ర ప్రపంచ విజేతలు పుస్తకాలను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రముఖ కవి విల్సన్‌రావు కొమ్మ వరపు, మదర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు చేపూరి శంకర్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.



## నేరెళ్ల శారదకు శుభాకాంక్షలు తెలిపిన మద్ది సురేఖ



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద ని తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ కరుణాకర్ రెడ్డి మర్యాదవూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మునుముందు మంచి పదవులను అధిరోహించి ప్రజా సేవలో ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మద్ది చైతన్య రెడ్డి ,అనిల్ కుమార్ రెడ్డి లు పాల్గొన్నారు.

## ప్రశాంత్‌నగర్‌లో శ్రీ శాకాంబరి దేవి రూపంలో అమ్మవారు

### ప్రత్యేక పూజలు చేసిన శ్రీ కనకదుర్గాదేవి ఆలయ కమిటి సభ్యులు, భక్తులు

### హాజరైన ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్న్యూస్ః ఆషాడ మాసం పురస్కరించుకొని వనస్థలిపురం ప్రశాంత్‌నగర్ కాలనీలో వెలిసియున్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గా దేవి అమ్మవారిని శుక్రవారం శ్రీ శాకాంబరి దేవి రూపంలో అలంకరించారు. ఈ సందర్భంగా ఉదయం ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ ఆలయ కమిటి వారి ఆహ్వానం మేరకు శ్రీ శాకాంబరి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ సంరెడ్డి భుజంగరెడ్డి, ప్రధాన కార్యదర్శి పద్మారెడ్డి, కోశాధికారి వీరేశలింగం, కిరణ్, అరుణమ్మ, పద్మజారెడ్డి, వాణి, మురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశం

### హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్ రావు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :భారతీయ జనతా పార్టీని సంస్థాగతంగా మరింత పటిష్టం చెయ్యాలని బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు అన్నారు. శుక్రవారం బిజెపి నగర కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి గౌతమ్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 21 న ఆదివారం రోజున హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని జయ గార్డెన్స్ లో జరగనున్నదని తెలిపారు. ఈ జిల్లా కార్యవర్గ సమావేశానికి అర్హత ఉన్న ప్రతి ఒక్కరు హాజరు కావాలని గౌతమ్ రావు కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఆనంద్ గౌడ్, సందీప్ సాయి, నంద కిషోర్, అమృాఎత, వనం రమేష్, సూర్య ప్రకాష్ సింగ్, అనంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత్‌నగర్ శ్రీ షిర్డి సాయిబాబా సంస్థాన్‌లో ఈనెల 21న గురుపౌర్ణమి మహోత్సవం

### ఆదివారం ఉదయం 9 గంటలనుండి సామూహిక సాయి వ్రతములు

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం ప్రశాంత్‌నగర్‌లోని శ్రీ షిర్డి సాయిబాబా సంస్థాన్ ఈ నెల 21వ తేదీ ఆదివారం గురు పౌర్ణమి మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న ఆలయ కమిటి ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవంలో భాగంగా ఉదయం కాకడ హారతి, గణపతి పూజ, మూలవిరాట్‌కు 108 కలశములతో శతఘటాభిషేక ము, విశేష అలంకరణ, దత్త హోమము, విష్ణు సహస్ర నామ పారాయణ, సంస్థాన్ హారతి, తీర్ధ ప్రసాద వితరణ, సామూహిక సాయి వ్రతములు, మధ్యాహ్న హారతి, అన్న సమారాధన, సంధ్యాహారతి, పల్లకీ సేవ, శేజ్ హారతి కార్యక్రమాలు జరుగుతాయని సాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## సురభి థియేటర్‌లో 20, 21 తేదీలలో పౌరాణిక పద్య నాటకాలు

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం సురభి థియేటర్‌లో ఈనెల 20, 21 తేదీలలో ప్రతి రోజు సాయంత్రం శ్రీ వినాయక నాట్య మండలి సురభి వారిచే చారిత్రాత్మక నాటకము కలియుగ ప్రత్యక్ష దైవము కోరిన వరాలనిచ్చు కొండల రాయుడు చరిత్ర శ్రీ శ్రీనివాస కళ్యాణం గొప్ప పౌరాణిక నాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సురభి వేణుగోపాల్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. నాటక మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ కోరాలక్ష్మి, సంగీత నాటక అకాడమీ పూర్వ చైర్మన్ శివకుమార్‌లు హాజరవుతున్నట్లు చెప్పారు. కళాభిమానులు, కాలనీల వాసులు అధిక సంఖ్యలో పాల్గొని నాటక ప్రదర్శను విజయవంతం చేయాలని వేణుగోపాల్‌రావు కోరారు.

# బన్సీలాల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో... నర్సింగ్ విద్యార్థినుల స్నాతకోత్సవం

## నర్సింగ్ అనేది ఉద్యోగం కాదు పవిత్రమైన వృత్తి : చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి







హైదరాబాద్,మేజర్ న్యూస్: హైదరాబాద్ కు చెందిన మహిళా దక్షతా సమితి, బన్సీలాల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో బీఎస్సీ నర్సింగ్ విద్యార్థినుల మూడో బ్యాచ్ స్నాతకోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు .స్నాతకోత్సవం అనేది ఎప్పుడూ గర్వం,విజయాల తో నిండిన ఒక ముఖ్యమైన సందర్భం.

ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్లు తమ సంప్రదాయ దుస్తులు ధరించి,వేదికపైకి వచ్చి తమ డిగ్రీ, అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా నర్సింగ్ కాలేజి ప్రిన్సిపాల్ సుశీలా పాటిల్ మాట్లాడుతూ,అధ్యాపకులు తమ విద్యా ప్రయాణం లో విద్యార్థులు చేసిన కృషిని, వారి అంకితభావాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.గౌరవ అతిథులుగా రమేష్ ఎస్ దమానీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ, రమేష్ దమానీ, జనరల్ ఫిజీషియన్,కార్డియాలజిస్ట్ డాక్టర్ రామ్ విలాస్ సాబూ,ఎండీఎస్ విద్యాసంస్థ ల ట్రస్టీలు సజ్జన్ కుమార్ గోయెంకా,ప్రకాశ్ గోయెంకా,అమెరికాలోని గూగుల్ డైరెక్టర్ షాలిన్ మాత్రి, మహిళా దక్షతా సమితి కార్యదర్శి అరుణా మలానీ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళా దక్షత విద్యాసంస్థల యాజమాన్యాన్ని, గ్రాడ్యుయేట్ నర్సింగ్ విద్యార్థులను అభినందిస్తూ ,నర్సింగ్ అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదు. అది ఒక పవిత్రమైన వృత్తికి పిలుపు అన్నారు. దీనికి కరుణ, సహానుభూతి, లోతైన బాధ్యత అవసరం, వైద్యరంగానికే గుండెకాయ లాంటి వృత్తిలోకి ప్రవేశిస్తున్నారు. మీరు సేవ చేసే వారి జీవితాల్లో లోతైన మార్పును తీసుకురాగల శక్తి మీకు ఉంటుంది. ఆధునిక నర్సింగ్ స్థాపకురాలు ఫ్లోరెన్స్ నైటింగేల్ మాటల్లో చెప్పాలంటే, నర్సింగ్ ఒక కళ, దాన్ని ఒక కళగా చేయాలంటే, ఇది ఏదైనా చిత్రకారుడు లేదా శిల్పి చేసే ఏకాగ్రతతో కూడిన కఠినమైన తయారీలా ప్రత్యేకమైన భక్తి అవసరం" అన్నారు. ప్రొఫెషనల్ నర్సులుగా మీ పాత్ర కేవలం సంరక్షకులు మాత్రమే కాదు.న్యాయవాదులు, విద్యావేత్తలు,నాయకులు కూడా అని గుర్తుం చుకోండి. మీ పాత్ర రోగుల మంచానికి మించి విస్తరించింది. మీరు రోగులకు స్వరాలుగా,నయం చేసే చేతులుగా, ఓదార్చే హృదయాలుగా ఉంటారనీ కొనియాడారు.మీరు అనేక సవాళ్లను ఎదుర్కొంటారు, బాధను చూస్తారు, కొన్నిసార్లు హృదయ విదారక దృశ్యాలూ చూడాల్సి వస్తుంది. కానీ వీటన్నింటి ద్వారా మీరు మనిషి ఆత్మ పరిస్థితిని, కొలుకోవడంలో ఉండే ఆనందాన్ని, మీ నుంచి సాయం పొందినవారి కృతజ్ఞతను కూడా చూస్తారు. పట్టభద్రులారా.. మీరు మీ టోపీలు, గౌన్లను ధరిస్తున్నప్పుడు,ఇది ప్రారంభం మాత్రమే అని గుర్తుంచుకోండి. ప్రపంచానికి మీ నైపుణ్యాలు, కరుణ, అంకితభావం గతంలో కంటే ఇప్పుడు చాలా అవసరం. సవాళ్లను స్వీకరించండి, నేర్చుకోవడం కొనసాగించండి. మీరు చేసే ప్రతి పనిలోనూ శ్రేష్ఠత కోసం ప్రయత్నించండని సూచించారు.ఈ సందర్భంగా రమేష్ ఎస్ దమానీ ఫైనాన్స్ లిమిటెడ్ ఎండీ, ప్రముఖ నవలా రచయిత,కవి రమేష్ దమానీ మాట్లాడుతూ, "మేరీ ఏంజెలో ఈ వృత్తి గురించి చాలా స్పష్టంగా చెప్పారు. శరీరాన్ని,మనసును,గుండెను,ఆత్మను కూడా కోలుకునేలా చేసే అవకాశం మీకు లభించింది. రోగులు మీ పేరు మర్చిపోవచ్చు. కానీ, మీరు వాళ్లను ఎలా భావించేలా చేశారో మాత్రం ఎప్పటికీ మర్చిపోరు. మీ స్నాతకోత్సవం సందర్భంగా అందరికీ అభినందనలు. ఒక పవిత్ర మైన వృత్తిని ఎంచుకున్నందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా అన్నారు.

ఈ సందర్భంగా ఎండీఎస్ విద్యాసంస్థల అధ్య క్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్ మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థుల కోసం "గూగుల్ మెంటార్ షిప్" ప్రోగ్రాంను ప్రారంభించడం సంతోషంగా ఉంది ,ఎండిఎస్ విద్యా సంస్థలు ఎంఎస్సీ నర్సింగ్ కోర్సును ప్రారంభించడంతో పాటు, వైద్యరంగంలో పెరుగుతున్న డిమాండుకు అనుగుణంగా బీఎస్సీ నర్సింగ్ సీట్లను 50 నుంచి 140కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎండీఎస్ విద్యాసంస్థలు, బన్సీలాల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కార్యదర్శి అరుణ్ మాలిని, షాలిని మాత్రి తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ ఆల్వాల్, చిన్నన్న తోట కాలనీలో కార్పొరేటర్ పాదయాత్ర



ఆల్వాల్, మేజర్ న్యూస్, : ఆల్వాల్ సర్కిల్,133 డివిజన్, ఓల్డ్ ఆల్వాల్ చిన్నన్న తోట కాలనీ లో కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్, కాలనీ వాసులు, నాయకులు, తో కలసి శుక్రవారం పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ వాసులు తమ కాలనీ లో అంతర్గత రోడ్లు, పారిశుద్యం, భూగర్భ మురుగునీటీ వ్యవస్థ ఇబ్బందికరంగా మారిందని, పారిశుధ్యం సరిగాలేకపోవడం, భూగర్భ డ్రైనేజీ పై పర్యవేక్షణ లేక అక్కడక్కడ పాడై, దోమలు వృద్ధి చెందుతున్నాయని, అంతర్గత రోడ్లు గుంతలు ఏర్పడి ప్రజల రాకపోకలకు ఇబ్బంది గా ఉందని విన్నవించారు. నిరంతరం పారిశుధ్య పనులను చేపట్టడం, భూగర్భ మురుగునీటీ పారుదల వ్యవస్థను మెరుగు పరచాలని, అవసరమైన రోడ్లకు మరమ్మత్తులు చెయ్యడమే కాక నిర్వహణ చేయాలని వారు కోరారు. అత్యవసర ప్రాతిపదికన పనులను పూర్తిచేయాలని అభ్యర్తించారు.సమస్యలను తెలుసుకున్న కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ వీలైనంత త్వరలో సమస్యలనుఅధికారులతోచర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారిచేశారు. కార్యక్రమంలో 133 మచ్చబోల్లారం డివిజన్ కు సంబందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీ శైలం, కొండయ్య, సంతోష్ రెడ్డి, సంపత్ యాదవ్, విష్ణు, వెంకటేష్, నవీన్, శకుంతల, విజయ, రమాదేవి తదితరులు పాల్గొనగా, కాలిని వాసులు పూర్ణ చందర్, యాదగిరి, శ్రవణ్, దుర్గా రెడ్డి, వెంకట్ రావు, బలరాం, నర్సింగ్, రాము లు పాల్గొన్నారు.

# నందనవనంలో ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం

## - భగ్నం చేసిన మాజీ కార్పొరేటర్ పద్మ శీను నాయక్ - స్వాధీనం చేసుకున్న అధికారులు

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: హస్తినాపురం డివిజన్ లోనీ నందనవనం లో ఆదర్శ్ నగర్ కాలనీ, వెనుకవైపు ప్రభుత్వ భూమి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నిర్మాణంలో ఉన్న పోలీస్ స్టేషన్ మరియు ప్రక్కన ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలమును కొంత మంది కబ్జా చెయ్యడానికి ప్రయాత్నించారు. మాజీ కార్పొరేటర్ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసారు. స్థల వివరాలను అధికారులకు వివరించడం జరిగింది. సరూర్ నగర్ ఎమ్మార్వో , ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి లు సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రభుత్వ స్థలంగా గుర్తించారు. పట్టి స్థలంలో ప్రభుత్వ స్థలం అని బోర్డ్ పెట్టాలన్నీ అధికారులను కోరారు. గతంలో కూడ కబ్జాదారులు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నాలు జరిగాయని ఆమె తెలిపారు. అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందన్ రావు కి ఫిర్యాదు చేయగానే సరూర్ నగర్ ఎమ్మార్వో వచ్చి అక్రమ కట్టాలను కూల్చివేసారని గుర్తు చేశారు.



# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ :మూసారాంబాగ్ డివిజన్లోని సాయి నగర్ నాలా వద్ద రేషన్ షాప్ నందు ఉన్న శుక్రవారం 6.7 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా మీడియా సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షపు నీరు రోడ్లపై నిలవకుండా ఉండే విధంగా సిసి రోడ్డు పనులను చేపట్టాలని అలాగే నాణ్యత విషయంలో రాజీ పడకుండా చూడాలని కాంట్రాక్టర్ మరియు అధికారులను సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బస్సు వాసులు గడ్డం నరసింహ,సిద్ధూ,సంతోష్, ఉదయ్, ఉమేష్,దినేష్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలం

## కార్పొరేటర్ భానోత్ సుజాత నాయక్




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :పరిసరాల పరిశుభ్రత తోనే దోమల నివారణ సాధ్యమని ఆరోగ్యం పదిలమని హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ అన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా జిహెచ్ఎంసి ఎంటమాలజీ సిబ్బంది ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీలో శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించి సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ప్రతి గృహస్తులు తమ ఇంటి ముందు పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. ఖాళీ స్థలాలలో చెత్త చెదారాన్ని వేయకుండా చూసుకోవాల్సిన బాధ్యత కాలనీవాసులపై ఉందన్నారు .ఇంటి ముందు చెట్ల మధ్యలో కవర్లు పేపర్లు పడి నీరు ఉండడం వల్ల దోమలు అభివృద్ధి చెందుతాయని అలాంటి పరిస్థితి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సతీష్ గౌడ్ ,నరసింహ, గంధం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిల్మ్ నగర్ రౌండ్ టేబుల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో
## పి.జె.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు బ్యాగుల పంపిణీ





జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ లో గల రౌండ్ టేబుల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పి.జే.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీ.జె.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, ఖైరతాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎంఎల్ఏ పి విజయ రెడ్డి విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ యాదవ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :హయత్ నగర్ పరిధిలో 20 శనివారం 30 నిమిషాల పాటు విద్యుత్ సరఫరాలో స్వల్ప వ్యవధిలో అంతరాయం ఏర్పడుతుందని ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. 11 కె.వి ఫీడర్లో కొత్త సర్వీస్ కనెక్షన్లను విడుదల చేయడానికి మరియు క్రింది ఫీడర్లో కొన్ని చిన్న నిర్వహణ పనులను నిర్వహించడానికి 30 నిమిషాల సమయాన్ని అంతరాయంగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. 11 వీరబద్రనగర్ ఫీడర్ 33/11 కె.వి మదర్ డెయిరీ 11గంటల నుండి 11:30 గంటల వరకు సుభోదయ కాలనీ, సుబ్రమణ్య కాలనీ, వుకట్ నగర్, వీరబద్రనగర్, సూర్యనగర్ మరియు పరిసర ప్రాంతాలు. 33/11 కె.వి మదర్ డెయిరీ ఎస్ ఎస్ నుండి వెలువడే 11 కె.వి స్వాతి రెసిడెన్సీ ఫీడర్, 11 గంటల నుండి 12గంటల వరకు. ప్రియదర్శిని కాలనీ, సి ఎస్ ఆర్ కాలనీ, గ్రీన్ సిటీ కాలనీ, శ్రీ గాయత్రి, వీరనగుట్ట, ఆకాష్ నగర్, అంజలి రెసిడెన్సీ, స్వాతి రెసిడెన్సీ, హతిగూడ, అంజంద్రి, శ్రీ రాంనగర్, పావనగిరి కాలనీ, శివం హిల్స్, రాజ రాజేశ్వరి కాలనీ మరియు 33/11 కె.వి హయత్నగర్ ఎస్ ఎస్ నుండి 11 కె.వి హయత్నగర్ ఫీడర్ 12గంటల నుండి 12:30 వరకు శ్రీనివాస కాలనీ, పద్మావతి కాలనీ, తెలంగాణ పద్మావతి కాలనీ మరియు పరిసర ప్రాంతాలు. 33/11 కె.వి నుండి వెలువడే 11 కె.వి మదర్ డైరీ ఫీడర్హయత్నగర్ ఎస్ ఎస్ నుండి 12 గంటల నుండి 13:00 గంటల వరకు, టి-నగర్, ఆదిత్య నగర్, హోవార్డ్ పాఠశాల ప్రాంతం, ఎల్లారెడ్డి కాలనీ మరియు పరిసర ప్రాంతాలు. 33/11 కె.వి మదర్ డెయిరీ ఎస్ ఎస్ నుండి వెలువడే 11 కె.వి సీతారాంపురం ఫీడర్ నుండి 13 గంటల నుండి 13:30 గంటల వరకు సత్య నగర్, సుభోదయ కాలనీ, కొలన్ శివారెడ్డి కాలనీ మరియు పరిసర ప్రాంతాలు. 33/11 కె.వి మదర్డైరీ ఎస్ ఎస్ నుండి వెలువడే 11 కె.వి విజయనగర్ కాలనీ ఫీడర్. నుండి13:30 గంటల నుండి 14:00 గంటల వరకు ప్రగతి నగర్, విజయ్ నగర్ కాలనీ లలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ ఆంజనేయులు తెలిపారు.

## ఏకలవ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన బెల్లయ్య నాయక్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి,రాష్ట్రంలో ఎంతో వెనుకబడిన ఏరుకల జాతిని గుర్తించి,తమ జాతి అభివృద్ధికోసం గిరిజన శాఖ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ డా. బెల్లయ్య నాయక్ అన్నారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన ఏకలవ్య జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏరుకల జాతికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని,ప్రభుత్వ పథకాల్లో తమ జాతికోసం ప్రత్యేక చొరవ తీసుకుంటానన్నారు. ట్యాంక్‌బాండ్‌వద్ద ఏకలవ్య విగ్రహన్ని ఏర్పాటు చేసేందుకు తనవంతు పూర్తిగా కృషి చేస్తానన్నారు. సాంబయ్య ప్రసంగిస్తూ ఏకలవ్యుడి జీవిత్ర చరిత్ర,ఆయన చేసిన త్యాగం గురించి ప్రత్యేకంగా పాఠ్య పుస్తకాల్లో ముద్రించాలని ఆయన కోరారు.

## అమీర్‌పేట్‌లో బడే నాల్ సాబ్-ఛోటే నాల్ సాబ్ పీర్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అమీర్‌పేట్ వాసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అమీర్‌పేట్ గ్రామంలో ప్రతి ఏటా మొహర్రం పండుగ సందర్భంగా ఆషూర్ ఖానాలో ప్రతిష్టించిన "బడే నాల్ సాబ్-ఛోటే నాల్ సాబ్ "పీర్లను పెద్ద సంఖ్యలో పలు ప్రాంతాలనుంచి భక్తులు తరలివచ్చి,పీర్లను దర్శించుకుని,అనంతరం పీర్లకు దట్టీలు సమర్పించి,తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పీర్లను ఎత్తుకున్న నరేందర్ సాగర్,ఖద్మేకార్ విద్యా,శ్యామా,బన్సీలాల్‌లు ప్రత్యేకంగా భక్తులను ఆశీర్వదించి, ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.



## వాటర్ బోర్డు సీఎండీ శ్రీధర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించిన బిజెపి నేతలు



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : నగరంలో ఉన్న నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వాటర్ బోర్డు సిఎండి శ్రీధర్ రెడ్డికి భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు, మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్ లు శుక్రవారం వినతి పత్రం అందజేశారు . అనంతరం వారు మాట్లాడుతూ.. హైదరాబాద్ మహా నగరంలో నెలకొన్న నీటి సమస్యను, డ్రైనేజి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. నగరంలో డ్రైనేజి నీరు మంచినీటిలో కలవడంతో మంచి నీరు సరిగ్గా రాక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆయన గుర్తు చేశారు. నగరంలో కలుషిత నీరు త్రాగడంతో ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారని గౌతమ్ రావు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజశేఖర్ రెడ్డి, కార్పోరేటర్ అమృతా తదితరులు పాల్గొన్నారు.

## రైతు, కార్మిక రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం : ఐలయ్య గౌడ్

కొంపల్లి మేజర్ న్యూస్ : రైతు, కార్మిక రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యమని ఐఎన్టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్ధన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్మికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గూడ ఐలయ్య గౌడ్ డివిజన్లోని మున్సిపల్ కార్మికులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కార్మిక పక్షపాతి అని పేదవాళ్లకు అండగా నిలిచే ప్రభుత్వమని అన్నారు. గత ప్రభుత్వంలో మున్సిపల్ కార్మికులు సమ్మె చేసి అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారని, తెలంగాణ సాధనలో మున్సిపల్ కార్మికులు సకలజనుల సమ్మెలో ప్రధాన పాత్ర



పోషించారని గుర్తు చేశారు. రైతులకు ఏ విధంగా 2 లక్షల రుణమాఫీ చేసారో అదేవిధంగా మున్సిపల్ కార్మికులకు రేవంత్ రెడ్డి నాయకత్వం కనీస వేతనం పర్మనెంట్ ఉద్యోగాలు వస్తాయని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రైతులు సంబరాలు జరుపుకొని భారతదేశంలోనే ఆదర్శ ముఖ్యమం త్రిగా రేవంత్ రెడ్డి మంత్రివర్గం పనిచేస్తుందని అన్నారు. కార్మిక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి అంజయ్యను మంత్రిగా చేసి కార్మిక రాజ్యం కాంగ్రెస్తోనే సాధ్యమని నిరూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు ఎం జనార్ధన్, మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ యాదగిరి తదితరులు పాల్గొని మున్సిపల్ కార్మికులకు భవిష్యత్తు భరోసా కల్పించారు

## నూతి శ్రీకాంత్ గౌడ్‌ను సత్కరించిన రామన్ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీ కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన నూతి శ్రీకాంత్ గౌడ్ కు సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ అభినందనలు తెలిపారు. శుక్రవారం నాయకులు రామారావు గౌడ్, సత్యం గౌడ్, వెంకట్, సాల్మన్ రాజ్, అభిషేక్ రెడ్డిలతో కలిసి తన కార్యాలయంలో శాలువాతో సత్కరించి తమ అభిమానాన్ని చాటారు. తన పదవీకాలంలో శ్రీకాంత్ గౌడ్ బీసీల ప్రగతి కోసం పనిచేసి మంచి నేతగా గుర్తింపు పొందాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అలంకరించి బీసీ నేతగా గొప్ప పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని రామన్ గౌడ్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## సత్కారం



రాష్ట్ర పౌర గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు రియాజ్ ను నగర గ్రంధాలయ సంస్థ స్వీపర్ల కమిటీ కలసి ఆత్మీయంగా సత్కరించారు.:
ముషీరాబాద్ మేజర్ న్యూస్

## సీఎంఆర్ఎఫ్ చెక్‌లు పంపిణీ చేసిన మాగంటి

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపినాథ్ యూసఫ్ గూడా డివిజన్ స్రవంతి నగర్ వార్డు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులు చెక్ అందించారు. వీరిలో మల్లికాకు 36500/-, కాలిం ఉద్దీన్ కు 39000/- రూపాయల చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో యూసఫ్ గూడా కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, డివిజన్ ప్రెసిడెంట్ సంతోష్, నర్సింగ్ దాస్, బసవరాజు, బండి రాజు, బాబీ, అజర్, గణేష్, అమ్మాజీ, ప్రసన్న, సాయి లక్ష్మి మరియు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సేవ కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజా పాలన ఆరు గ్యారంటీల్లో భాగంగా గృహజ్యోతి,మహాలక్ష్మి పథకాలు రాని దరఖాస్తుదారుల డేటా సవరణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి ఆదేశాలమేరకు ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకుని,తగిన లబ్ది పొందాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ఆయన సందర్శించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టరు వెంకటాచారి,ఈడిఎం రజిత తదితరులు పాల్గొన్నారు.

# సాయి సేవా సంఘ్ ఆర్గనైజేషన్ 35వ వార్షికోత్సవ వేడుకలు

## - సింగర్ మంగ్లీ లైవ్ ఇన్ కాన్సర్ట్, - టిక్కెట్ల ద్వారా వచ్చే నిధులను ఆడపిల్లల చదువుకు






హైదరాబాద్, మేజర్ న్యూస్: నిరుపేద పిల్లలు, మహిళల సాధికారత చదువు కోసం సాయి సేవా సంఘ్ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో, 35వ వార్షిక వేడుకలను ఆగస్టు 3న మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో సాయంత్రం 6 గంటలకు టచింగ్ హార్ట్స్ పేరుతో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి నేపథ్య గాయిని మంగ్లీ చే ప్రత్యక్ష సంగీత కార్యక్రమం, సాయి సేవా సంఘ్‌లోని అనాథ విద్యార్థునిలచే అబ్బురపరిచే నవ దుర్గా నృత్య వేడుకను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ముఖ్యతిధిగా విచ్చేయడంతోపాటు అతిథులుగా జబర్దస్త్ ఫేం ఆటో రామ్ ప్రసాద్, బుల్లెట్ భాస్కర్, నాటీ నరేష్ విచ్చేయనున్నారు. టికెట్స్ బుక్ మై షో లో ఉన్నాయి టిక్కెట్ల ద్వారా వచ్చే నిధులను ఆడపిల్లల చదువుకు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని రామ నాయుడు స్టూడియోలో సాయి సేవా సంఘ్ ఆర్గనైజేషన్,సింగర్ మంగ్లీ ప్రత్యక్ష సంగీత వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం నాడు సింగర్ మంగ్లీ, బుల్లెట్ భాస్కర్, సాయి సేవా సంఘ్ ఆర్గనైజేషన్ నిర్వహకులు విజయలక్ష్మి వైస్ ప్రెసిడెంట్ సాయి సేవా సంఘం, అరుణ ప్రదీప్ సెక్రటరీ,సాయి గౌరీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, శ్రీ వల్లి ఆవిష్కరించారు. సాయి సేవా సంఘ్ నిర్వాహకులు మాట్లాడుతూ, 35వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నందుకు మేము సంతోషిస్తున్నాము. ప్రతి అడుగుతో, మేము మా విద్యార్థులకు నాయకత్వం వహించడానికి ప్రత్యేక వేదికలను ఏర్పాటుచేస్తున్నాము. ఆడపిల్లలకు సమృద్ధిగా అవకాశాలను అందించడం, వారి అభిరుచులను గుర్తించి అందుకు అనుగుణంగా వారిని ముందుకు కొనసాగించడం మా లక్ష్యం అన్నారు. భవిష్యత్తు భారత్ రూపకల్పనలో ప్రతి ఒక్కరూ తమతో కలిసి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా ఆడపిల్లల విజయగాథలను వివరించే ఆడియో-విజువల్ ప్రెజెంటేషన్‌లను ప్రదర్శించడం ద్వారా రాబోయే సంవత్సరాల్లో మా విజన్‌ను పంచుకోవడం ద్వారా జంట నగరాల్లో మా సంస్థ గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.

# సత్తా చాటిన పారా అథ్లెట్స్ - 16 పతకాలు కైవసం





హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆదిత్య మెహతా ఫౌండేషన్‌లో శిక్షణ పొందిన నవోదయ విద్యాలయ సమితి పారా అథ్లెట్స్ సత్తా చాటారు. బెంగళూరులోని శ్రీ కాంతీరవ స్టేడియంలో జరిగిన 13వ జాతీయ జూనియర్, సబ్ జూనియర్ పారా అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో 16 పతకాలు సాధించారు. ఈ ఈవెంట్ జూలై 15 నుంచి 17వ తేదీ వరకు జరిగాయి. భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు జవహర్ నవోదయ విద్యాలయ (జేఎన్వీ) సహకారంతో ఆదిత్య మెహతా ఫౌండేషన్‌లో శిక్షణ పొందారు. వీరు ఎక్సలెన్స్ జేఎన్వీ రంగారెడ్డి సెంటర్‌లో ఉంటున్నారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్‌కు చెందిన ఇన్ఫినిటీ పారాస్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందుతున్నారు.

ఈ సందర్భంగా ఆదిత్య మెహతా ఫౌండేషన్ కోచ్, వ్యవస్థాపకుడు ఆదిత్య మెహతా మాట్లాడుతూ ఈ విజయం అపూర్వమైనదన్నారు. యువ పారా-అథ్లెట్ల అంకితభావానికి నిదర్శనమన్నారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్ పారాథ్లెట్‌లను గుర్తించి.. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై రాణించేందుకు అవసరమైన వనరులు, శిక్షణను అందించడానికి కట్టుబడి ఉందన్నారు. ఇప్పటి వరకు సాధించిన పురోగతిపై గర్వంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తామని తెలిపారు.

ఆదిత్య మెహతా ఫౌండేషన్ శ్రేయోభిలాషులు, స్పాన్సర్‌లు - యూఎస్టీ, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్, జీఎంఎంసీఓ, ఎన్ఎండీసీ, ముద్రా ట్రస్ట్, నిర్మాణ్, ఆల్కాన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఛాంపియన్‌షిప్‌లో కీర్తిని తెచ్చిన 9 మంది అత్యుత్తమ విద్యార్థులు

1. శివాని (టీ/ఎఫ్-46) (జేఎన్వీ) ఆంధ్రప్రదేశ్: 2 బంగారు పతకాలు (షాట్‌పుట్, 100 మీటర్లు), 1 బంగారు పతకం (జావెలిన్).
2. జ్యోతి (ఎఫ్-57) (జేఎన్వీ) హర్యానా: 2 సిల్వర్ మెడల్స్ (షాట్‌పుట్, డిస్కస్).
3. యశోద (టీ/ఎఫ్-47) (జేఎన్వీ) ఛత్తీస్‌గఢ్: 1 కాంస్య పతకం (లాంగ్ జంప్), 1 సిల్వర్ మెడల్ (100 మీటర్లు)
4. లోకేష్ (ఎఫ్/46) (ఏఎంఎఫ్, తెలంగాణ): 1 సిల్వర్ మెడల్ (జావెలిన్), 2 గోల్డ్ మెడల్స్ (షాట్‌పుట్ %�డ% డిస్కస్)
5. ప్రీతమ్ (ఎఫ్-56) (జేఎన్వీ) హర్యానా: 1 బంగారు పతకం %శ్రీ%(షాట్‌పుట్)
6. దేవేంద్ర (టీ/ఎఫ్-47) (జేఎన్వీ, తెలంగాణ): 1 కాంస్య పతకం (షాట్‌పుట్), 1 బంగారు పతకం (డిస్కస్)
7. సంతోష్ (టీ/ఎఫ్-44) (కర్ణాటక): 1 కాంస్య పతకం (డిస్కస్)
8. లాల్‌రామ్ (ఎఫ్-44) (అస్సాం): 1 కాంస్య పతకం (జావెలిన్)
9. అమరజ్యోతి (ఎఫ్-57) (అస్సాం): 1 కాంస్య పతకం (డిస్కస్)

# ఉత్సాహంగా సాఫ్ట్‌వేర్ సంస్థ వార్షికోత్సవం

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆంపిల్ లాజిక్ సంస్థ 15వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం గచ్చిబౌలి లోని సంధ్య కన్వెన్షన్ లో వేడుకగా జరిగాయి. సంస్థ ఉద్యోగులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉద్యోగినులు నిర్వహించిన ర్యాంప్ వాక్ అదరహో అనిపించింది. సంస్థ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ సాధించిన ఉద్యోగులకు వారు జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. సంస్థ సీఈఓ మన్నె వెంకన్న చౌదరి మాట్లాడుతూ తమ సంస్థ ఉద్యోగుల సహకారం తో దినదినాభివృద్ధి చెందుతుందని తెలిపారు. లైఫ్ సైన్సెస్ కెమికల్ మ్యాన్ ఫ్యాక్చరింగ్ కంపెనీలకు తాము సాఫ్ట్వేర్ సహాయం చేస్తుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థకు చెందిన 200 మందికి పైగా ఉద్యోగులు పాల్గొన్నారు.





# ఎరయా లైఫ్‌స్పేస్ లిమిటెడ్ ఎబిక్స్, ఇంక్. అక్విజిషన్ కోసం 101 కోట్ల చెల్లింపు

ERAAYA
Lifespaces Limited

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : ఎరయా లైఫ్‌స్పేస్ లిమిటెడ్. 16 జూలై 2024న 12 మిలియన్ (సుమారు 101 కోట్లు) చెల్లించబడిన ఎబిక్స్, ఇంక్ కొనుగోలు కోసం వేచించినట్లు పేర్కొంది.ఎరయా లైఫ్‌స్పేస్ లిమిటెడ్. నేతృత్వంలోని కన్సార్టియం సమర్పించిన బిడ్ ఆమోదించబడింది మరియు ఈ. బీక్స్ కోసం అత్యధిక మరియు ఉత్తమమైన బిడ్‌గా ఆమోదించబడింది మరియు ఆపాదించబడిన ఎంటర్‌ప్రైజ్ విలువతో యూ.ఎస్ దివాలా కోర్టు పర్యవేక్షించిన వేలం ప్రక్రియను అనుసరించి విజేతగా ప్రకటించబడింది.కన్సార్టియం, ఈ .బి. క్ష్ మరియు బి.ఇక్స్ యొక్క రుణదాతలు మరియు ఇతర వాటాదారుల మధ్య కొనసాగుతున్న చర్చలకు లోబడి, దాని అధ్యాయం 11 ప్రొసీడింగ్‌లలో ప్రతిపాదించబడిన ఈ బిక్స్ యొక్క పునర్వ్యవస్థీకరణ ప్రణాళిక ద్వారా సముపార్జన అమలు చేయబడుతుంది. యూ.ఎస్ దివాలా న్యాయస్థానం పునర్వ్యవస్థీకరణ ప్రణాళికను రుణదాతలకు ఓటింగ్ కోసం పంపడానికి అనుమతించింది మరియు ప్లాన్ ఆమోదం కోసం విచారణను షెడ్యూల్ చేసింది.

# చార్మినార్, బిర్యానీలను మించిన హైదరాబాద్ విశేషాలను చూడండి




హైదరాబాద్, మేజర్ న్యూస్: అత్యంత ప్రశంసలు పొందిన డిజిటల్ సిరీస్ తాజా సీజన్‌లో భారత దేశపు ఆహార, ప్రయాణ ప్రియుడు రాకీ సింగ్ వర్షాకాలపు మేఘాలను వెంబ డిస్తున్నాడు. ఈ పర్యటనలో భాగంగా దక్షిణ భారత దేశంలోని అద్భు తాలను అన్వేషిం చడానికి అతను తూర్పు తీరం వెంబడి డ్రైవ్ చేస్తాడు. మనోహరమైన చరిత్ర కలిగిన ప్రాంతాల మీదుగా, మంత్రముగ్ధులను చేసే ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ, వైవిధ్యభరిత వంటకాలను రుచి చూస్తూ అతను మైమరచిపోతాడు. హైదరాబాద్ నుండి పుదుచ్చేరికి చేసే ఈ ప్రయాణం దారిలో ఎదురయ్యే గొప్ప తినుబండారాలను రుచి చూస్తూ, స్థానిక లెజెండ్లను, ఆఫ్-బీట్ ప్రాంతాలను వీక్షిస్తూ సాగుతుంది. సుందరమైన ప్రకృతి దృశ్యాలను చూస్తూ, అద్భుతమైన సాహసాలు చేస్తూ సాగే ఈ రోడ్ ట్రిప్ లో ప్రేక్షకులు అతనితో జట్టు కట్టవచ్చు. హిస్టరీ టివి18, రాకీ, మయూర్ ల సోషల్ మీడియా ఖాతాలలో జూలై 23 నుండి ఆగస్టు 3 వరకు అతని ప్రయాణాన్ని అనుసరించండి.హైదరాబాద్‌లో మూడురోజుల ప్రయాణంతో ఈ సీజన్ ప్రారంభమవుతుంది. వివిధ డివైజులలో తక్కువ సమయంలో ఆహ్లాదాన్ని అందించే కార్యక్రమాల కోసం ఎదురుచూసే ఆధునిక ప్రేక్షకులను దీని డిజిటల్ ఫస్ట్ వ్యూహం ఆకట్టుకుంటోంది. రాకీ జోకులు, ప్రత్యేక చాతుర్యం, వైవిధ్యభరిత అనుభవాలతో పాటు అకస్మాత్తుగా జరిపే సాహసాలు ఈ సిరీస్ ను విజ య పథాన నిలిపాయి. లాంచ్ చేసిన నాటి నుండీ, ప్రేక్షకులను 22 రాష్ట్రాల్లో జరి పిన 21,000 కి.మీ.ల మైమరపించే యాత్రలకు తీసుకు వెళ్ళింది. 1400 కోట్ల ఇంప్రెషన్లు, 46 కోట్ల వీడియో వ్యూలను సాధించింది. ఈ అసా ధారణ మైన విజయం ఈ సిరీస్‌కు ప్రేక్షకులతో కనెక్ట్ కాగలిగే అనూహ్యమైన సామర్థ్యం ఉందని, మరపురాని అనుభూతుల్ని మిగులుస్తుందనిరుజువుచేస్తోంది.

# సందడి



స్ప్రింగ్ డేల్స్ హై స్కూల్ విద్యార్థులకు బోనాల విశిష్టతను తెలుపుతున్నారు. 9వ తరగతి భార్గవి అమ్మవారి బొమ్మతో సందడి చేసింది ఇలా. శనివారం స్కూల్లో బోనాల సందడి ఉందని స్కూల్ నిర్వాహకులు తెలిపారు :ముషీరాబాద్ మేజర్ న్యూస్

# జర్నలిస్టు కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి ఎన్నికలు జరపండి

**● కో ఆపరేటివ్ కమిషనర్‌ను కోరిన జర్నలిస్టులు ● హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని వినతి**



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : జర్నలిస్టు కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, జూబ్లీహిల్స్‌కు హైకోర్టు ఉత్తర్వుల మేరకు వెంటనే ఎన్నికలు జరపాలని కోరుతూ జెసిహెచ్‌ఎస్ఎల్ కోర్ కమిటీ ఆధ్వర్యంలో కో ఆపరేటివ్ కమిషనర్, రిజిస్ట్రార్ కో ఆపరేటివ్ సొసైటీస్ పి.ఉదయ్ కుమార్ కలిసి వినతిపత్రం సమర్పించారు. గత నాలుగు సంవత్సరాలుగా ఎన్నికలు జరపకపోవడంతో సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా నాన్ అలాటీ సభ్యులు తీవ్రంగా నష్టపోయారని విన్నవించారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం సొసైటిలో సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్కరికీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని కోరారు. 4 నెలల లోపు ఎన్నికలు పూర్తి చేయాలని కోరగా కమిషనర్ సానుకూలంగా స్పందించారు. అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత తొందరగా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

నిత్యం అనేక ఇబ్బందులు పడుతూ జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్న జర్నలిస్టులకు వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని జెసిహెచ్‌ఎస్ నాయకులు కోరారు . కమిషనర్‌ను కలిసిన వారిలో జర్నలిస్టు కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ నాయకులు బ్రహ్మాండబేరి గోపరాజు, భీమగాని మహేష్ గౌడ్, సునీత,గయాస్ పాషా, జి.రఘు, పి.సాగర్, పర్వీన్, ఎం.శ్రీనివాస్ , రామకృష్ణ, కె.రాజు, విఘ్నేశ్వర్ రావు, మునిరాజు తదితరులు ఉన్నారు.

# సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పది

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని,గౌరవంగా పదవి విరమణ పొందడం గొప్ప అదృష్టమని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. శేరిలింగంపల్లి డివిజన్ గోపినగర్ లోని ప్రభుత్వ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు షమీమ్ ఉద్యోగ విరమణ ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల బృందం కార్పొరేటర్ ని ఘనంగా సత్కరించారు. అనంతరం కార్పొరేటర్ రాగం ప్రధానోపాధ్యాయురాలు షమీమ్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులను ఒక ఉన్నత స్థాయికి తీసుకువచ్చేందుకు అహర్నిశలు కృషిచేసి పదవి విరమణ పొందడం సంతోషదగ్గ విషయం అన్నారు.పదవి విరమణ పొందిన ఉద్యోగులు సమాజసేవలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు . 7 సంవత్సరాలుగా ఈ పాఠశాలలో తన విధులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు శివరాజ్ ని అభినందించారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ప్రధానంగా ఉపాధ్యా యుల పాత్ర గొప్పదని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యా యురాలు పాఠశాల కొరకు ఎంతో కృషి చేసారని, వారు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ ఆయన ప్రార్దించారు. పాఠశాల అభివృద్ధికి మరియు వారితో ఉన్న మధుర జ్ఞాపకాలను, అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, గోపి నగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, కె ఎన్ రాములు, దివాకర్ రెడ్డి, నర్సింహా, మహేష్, సుభాష్, దివ్య, నిరూప, తుకారామ్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు : ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాజ్, ఏంఈఓ వెంకట య్య, శ్రీనివాస రావు, పాండురంగ రెడ్డి, విష్ణు వందన, హిమ బిందు, శోభా రాణి, సుజాత, ఎస్ అశ్విన్, తదితర పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాల్గవ విడత క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ప్రారంభించారు. తెలంగాణలో ప్రారంభమైన నూతన రెన్యువల్ సభ్యత్వం క్రమంలో భాగంగా కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ లో జనసేన పార్టీ ఆఫీస్ నందు ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మొట్టమొదటగా తన సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం కార్యకర్తలకు అండగా నిలబడే సత్కార్యం అని అన్నారు. ప్రతి కార్యకర్తకి ప్రమాదవశాత్తు కష్టము వచ్చినప్పుడు వారి కుటుంబాలను జనసేన పార్టీ ద్వార ఆదుకోవడమే ఈ సభ్యత్వం యొక్క లక్ష్యం అని అన్నారు.జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ భావాలను పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్తే నమోదు కార్యక్రమము జనసేన పార్టీకి ప్రజలకు ఒక వారధి లాగా ఉంటుందని తెలిపారు. ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు చేయించుకోవాలని, జనసేన నాయకులు, వీర మహిళలు ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాముల కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

## గోల్కొండలోని శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాలకు రూ.3,91,205 హుండీ లెక్కింపు-ఈ.ఓ. శ్రీనివాసరాజు కోవెల

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోల్కొండలోని చారిత్రాత్మకమైన శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో భాగంగా నాలుగవ బోనానికి గురువారం రాత్రి వరకు అమ్మవారికి కానుకల రూపంలో భక్తులు హుండీలో భక్తులు అమ్మవారికి సమర్పించిన కానులను ఆలయ ఈ.ఓ. శ్రీనివాసరాజు కోవెల,ఆలయ తాత్కలిక ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అర్వింద్ మహేష్ కుమార్,సభ్యుల సమక్షంలో అమ్మవారి హుండీ డబ్బులను లేక్కించగా హుండీలో రూ.3,91,205లు అమ్మవారికి భక్తులు కానుకల రూపంలో చెల్లించారని వారు తెలిపారు.



## ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్-2024 గోడ పత్రికను ఆవిష్కరించిన డిఈఓఆర్ రోహిణి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్-2024 -25 దరఖాస్తు నమోదు ప్రక్రియపై వివరాలను సందేశ పూర్వకంగా గోడ పత్రికను హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి,అసిస్టెంట్ డైరెక్టర్ డి.ఈ.ఓ. కార్యాలయం బి. శ్రీనివాస్‌రెడ్డి,డి.ఎస్.ఓ. సి. ధర్మేందర్‌రావు,సూపరింటెండెంట్ శ్రీకాంత్ చేతులమీదుగా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం డి.ఈ.ఓ. మాట్లాడుతూ విద్యార్థుల మేదస్సుకు పదును పెట్టడంతోపాటు వారి ఆలోచనలను ఆవిష్కరించేందుకు ఈ వేదిక ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి పాఠశాలనుంచి 5 ప్రాజెక్టులు ఇన్‌స్పైర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు. జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులను ఏంపిక అయ్యేవిధంగా ప్రోత్సహించాలన్నారు. ఆరునుంచి పదవ తరగతి చదివే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రాజెక్టులను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోడానికి గడువు తేది 15,సెప్టెంబరు,2024వరకు ఉందన్నారు. ఈ ఏడాది దరఖాస్తు పెంచడమే లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని, ఉప విద్యా శాఖాధికారులకు,ప్రధానోపాధ్యాయులకు,గైడ్ టీచర్లను ఆదేశించారు.

# సాహితీ కిరణం పురస్కారాలు ప్రధానం

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :సాహితీ కిరణం 15వ వార్షికోత్సవ వేడుకలు త్యాగరాయ గానసభలో ఘనంగా జరిగాయి. సాహితీ ప్రముఖులకు వివిధ మహనీయుల పేరున పురస్కారాలను ప్రధానం చేశారు.పుర స్కార గ్రహీతలు వీరే :మరుమాముల దత్తాత్రేయ శర్మ రమణ వెలమ కన్ని బండారుపల్లి రామ చంద్ర రావు శైలజా మిత్ర నరసి రెడ్డి రాజేశ్వర్ రావు ఉదారి నాటాయణ తో బాటు మరో 6 గురికి పురస్కారాలను ప్రధానం చేశారు.డాక్టర్ కీవీ రమణా చారి గుది బండి వెంకట రెడ్డి బైసా దేవదాసు పొత్తూరి సుబ్బారావు పెద్దూరి వెంకార దాసు అతిధులుగా హాజరయ్యారు

## చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య ఎంతో కీలకం

**మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి**



నిజాంపేట్ మేజర్ న్యూస్ : చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య ఎంతో కీలకమని, పాఠశా లల్లో చేరేనాటికి అక్షరాలు, అంకెలు నేర్పి ఆటపాట లతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమ్మ మాట.. అంగన్వాడీ బాట కార్యక్ర మానికి శ్రీకారం చుట్టిందని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బాచుపల్లి 19వ డివిజన్ పరిధి అంగన్వాడీ కేంద్రంలో రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖా అమ్మమాట - అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులతో అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రెండున్నరేళ్ల వయసు నుంచి ఐదేళ్ల పిల్లల వరకు ఆకర్షితులయ్యేలా అంగన్వాడీ కేంద్రాలను ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని అన్నారు. చదువు, ఆరోగ్యంతో పాటు పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటలు.. నూతన బోధన పద్ధతులతో అంగన్వాడీ కేంద్రాలు ప్రతి అంశంలోనూ మెరుగుపడుతున్నాయని తెలిపారు. ఓ వైపు అంగన్వాడీ కేంద్రాలను కొత్త విధానంలోకి తీసుకురావడంతో పాటు, మరోవైపు అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. అదే విధంగా గర్భిణీలు, బాలింతలు, చంటి పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలు గురించి తెలియజేశారు. చిన్నారులకు, వారి తల్లులకు ఆపిల్ పండ్లు, అరటి పండ్లు, బిస్కెట్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, ఐసీడీఎస్ ఆఫీసర్, సీడీపీవో డా.శారద, సూపర్వైజర్ రేణుక, అంగన్వాడీ టీచర్లు, వైద్య, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికతను సరఫరా చేసే దేశంగా భారత్

## కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య ఎం సింధియా

హైదరాబాద్ మేజర్ న్యూస్: భారతదేశం సాంకేతికతను ఉపయోగించుకునే దేశం నుంచి సాంకేతికతను సరఫరా చేసే దేశంగా మారిందని ఈశాన్య ప్రాంత కమ్యూనికేషన్స్, డెవలప్‌మెంట్ మంత్రి జ్యోతిరాదిత్య ఎం సింధియా తెలిపారు. ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2024 థీమ్ 'ది ఫ్యూచర్ ఈజ్ నౌ' ను ఆయన ఆవిష్కరించారు. ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ 2024 అప్లికేషన్, వెబ్‌సైట్, నమోదు కోసం ఒక ప్రత్యేకమైన ఇంటరాక్టివ్ యాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియా మొబైల్ కాంగ్రెస్ ను గ్లోబల్ మెల్టింగ్ పాయింట్‌గా అభివర్ణించారు. 'ఫ్యూచర్ ఈజ్ నౌ' థీమ్ మన సామర్థ్యాలు, మన విజయాలు, భవిష్యత్తు అవకాశాలను సూచిస్తుందని తెలిపారు.. గత పదేళ్లలో టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. సాంకేతికత, కమ్యూనికేషన్లు అవకాశాల వేదికను అందజేస్తాయన్నారు. ఈ సందర్భంగా టెలికమ్యూనికేషన్ శాఖ కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ చైర్మన్, డీసీసీ, సెక్రటరీ (టీ) డాక్టర్ నీరజ్ మిట్టల్ మాట్లాడుతూ టెలికాం ఆవిష్కరణలు, టెలికాం స్కిల్లింగ్, టెలికాం సేవలు, టెలికాం తయారీ టెలికాం అప్లికేషన్‌ల రంగాలలో విశిష్టమైన కృషికి పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ టెలికాం ఎక్సలెన్స్ అవార్డ్స్ 2023ని ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభిజిత్ కిషోర్ పాల్గొన్నారు. స్టార్టప్‌లు, ఎంఎస్‌ఎంఈ కోసం టెస్టింగ్ స్కీమ్‌ను కూడా మంత్రి ప్రారంభించారు. సైబర్ సెక్యూరిటీ రంగాలలో కెపాసిటీ బిల్డింగ్ కోసం ఎన్టీఐపీఆర్ఐటీ, ఐఐటీ జమ్మూ మధ్య అవగాహన ఒప్పందాలపై సంతకాలను పర్యవేక్షించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్, సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా




సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆసియా ప్రీమియర్ డిజిటల్ టెక్నాలజీ ఎగ్జిబిషన్, ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) ఎనిమిదో ఎడిషన్ అక్టోబర్ 15 నుంచి న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో జరగనుంది. ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ 2024కి సమాంతరంగా భారతదేశం ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సమావేశాలను కూడా నిర్వహిస్తోంది. వరల్డ్ టెలికమ్యూనికేషన్ స్టాండర్డైజేషన్ అసెంబ్లీ న్యూ ఢిల్లీ 2024 (%ఔూూ% 2024), గ్లోబల్ స్టాండర్డ్స్ సింపోజియం (%+ూూ% 2024) 14-24 అక్టోబర్, 2024 వరకు ఇదే వేదికపై జరగనుంది.

# గర్భిణీలు రక్తహీనత బారినపడకుండా పోషక విలువలు ఉన్న ఆహారంను తీసుకోవాలి-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గర్భిణీలు రక్తహీనత బారిన పడకుండా ఉండేందుకు పోషక విలువలు కలిగి ఉన్న ఆహారంను,ఆకు కూరలను తప్పని సరిగ్గా తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం ఆయన సికింద్రాబాద్‌లోని పాన్‌బజార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ఆసుపత్రిలోని ప్రసూతి గదిని,ఆపరేషన్ థియేటర్,ఫిమేల్ వార్డ్,డ్రగ్స్ స్టోర్,ఆరోగ్యశ్రీ కేంద్రంను పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్సకోసం వచ్చిన రోగులతో కలెక్టర్ ప్రత్యేకంగా వారితో మాట్లాడుతూ వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎన్.సి.డి. పోర్టల్ ఏవిధంగా జనరేట్ చేస్తూ మంలు ఇండెంట్ చేస్తున్నారని ఆన్‌లైన్‌లో పరిశీలించాలన్నారు. గర్భిణీలు వేరే ప్రాంతానికి వెళ్ళినట్లయితే ఏ విధంగా ఫాలో ఆప్ చేస్తున్నారు వారికి ఏవిధంగా వైద్యవవేలు అందుతున్నాయో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. రక్త హీనత రాకుండా ఆకు కూరలు,పల్లి పట్టీలు,ఖర్జూరాలు తినాలని, ఐరన్ మాత్రలు వేసుకోవాలని,గర్భిణీలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే, పుట్టబోయే బిడ్డ ఏదుగుదల బాగుంటుందన్నారు. ప్రతి నెల ఆసుపత్రిలో చెకప్ చేసుకోవాలని,ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జె. వెంకటి, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎస్పీహెచ్‌ఓ. డా. జయశ్రీ,వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# లాల్‌దర్వాజా మహంకాళి అమ్మవారు-అక్కన్న -మాదన్న ఆలయాలను సందర్శించిన నగర పోలీస్ కమిషనర్ కె.శ్రీనివాసరెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బోనాల పండుగను పురస్కరించుకుని నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి శుక్రవారం లాల్‌దర్వాజా లోని చారిత్రాత్మకమైన శ్రీసింహవాహిని మహంకాళి అమ్మవారి దేవాలయాన్ని, అనంతరంఅక్కన్న- మాదన్న దేవాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీవారు పోలీస్ కమీషనర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ బోనాల పండుగ సందర్భంగా పోలీసులు చేపడుతున్న బందోబస్తు, భద్రత,ట్రాఫిక్ ఏర్పాట్లను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి భక్తులందరికి బోనాల పండుగ శుభకాంక్షలు తెలిపారు. ప్రారంభంగా నగర పోలీస్ కమీషనర్ ప్రత్యేక ఆలయ కమిటీ ప్రతినిధులతోకలిస ఆలయ శిఖర పూజ,ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించి నందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు. లాల్‌దర్వాజా అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని, తెలంగాణ రాష్ట్రం చాలా వేగంగా అభివృద్ధి చెంది ప్రజలందరు సుఖ,శాంతులతో,సంతోషంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా,ట్రాఫిక్ డి.సి.పి. ఆర్. వేంకటేశ్వర్లు, ఇతర అధికారులు ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ..ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం



చార్మినార్, మేజర్ న్యూస్: లాల్దర్వాజా ఫూల్బాగ్ చారిత్రాత్మక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్తల మండలి నూతన కమిటీ శుక్రవారం బాధ్యతలు చేపట్టింది. ఆలయ ధర్మకర్త మండలి నూతన కమిటీ ట్రస్టీలుగా బి.లెనిన్బాబు, ముద్దం.అమరేశ్వర్రెడ్డి, పి.వెంకటేశ్వర్రావు, బి.మధుసూధన్,ఆర్.మురళీధర్, ఎం.మోహన్రెడ్డి, పి.శైలజ, ఎక్స్ అఫీషియో మెంబర్గా కందాల మోహనాచారిలను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ నియమించింది. ఈ మేరకు నూతన ధర్మకర్తల కమిటీ సమావేశమయి చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి బోయ నాగేష్ సమక్షంలో బి.లెనిన్బాబును ఆలయ చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అనంతరం దేవాదాయ శాఖ అధికారి కె.సురేందర్కుమార్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఎన్.శ్రీనివాస్లు నూతన చైర్మన్ లెనిన్బాబు, ధర్మకర్తలుగా ముద్దం.అమరేశ్వర్రెడ్డి, పి.వెంకటేశ్వర్రావు, బి.మధుసూధన్, ఆర్.మురళీధర్, పి.శైలజలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అధికారులు ధర్మకర్తల మండలి నిర్వహించవలసిన బాధ్యతలు, కర్తవ్యాలను వివరించారు. ఆలయ సంప్రదాయ పరిరక్షణకోసం తీసుకోవాల్సిన విషయాలను ప్రధాన అర్చకులు కందాల మోహనాచారి వివరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ లెనిన్బాబు మాట్లాడుతూ చారిత్రాత్మక పాశస్త్యం కలిగిన ఫూల్బాగ్ వెంకటేశ్వర స్వామి ఆలయానికి పూర్వ వైభవం చేకూర్చటానికి ధర్మకర్తల సహకారంతో కృా ఎషిచేస్తానన్నారు. ఆలయంలో ప్రతి ఏటా సంప్రదాయంగా నిర్వహించే వసంత నవరాత్రి ఉత్సవాలు, శ్రీరామ నవమి కళ్యాణ మహోత్సవాలు, విజయదశమి వేడుకలను మరింత ఘనంగా నిర్వహించడానికి కృాఎషి చేస్తానన్నారు. తుది దశలో ఉన్న ఆలయ పునర్నిర్మాణ పనులను అతి త్వరలో పూర్తిచేస్తామన్నారు. అంతకుముందు నూతన ధర్మకర్తల మండలి ప్రతినిధుల బృాఎందం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించింది. సంప్రదాయం ప్రకారం ఆలయ అర్చకులు ప్రసాదం అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుర్గేష్ గౌడ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి భవనం ట్రస్ట్ కోశాధికారి..గుడాల రామనాథం కన్నుమూత

### సంతాపం ప్రకటించిన ప్రముఖులు



చార్మినార్, మేజర్ న్యూస్: దూద్ బౌలి వాసవి భవనం ట్రస్ట్ కోశాధికారి గుడాల రామనాథం గుప్తా(85) శుక్రవారం తుది శ్వాస విడిచాడు .గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నా ఆయన శుక్రవారం తెల్లవారుజామున మృాఎతి చెందాడు .ఆయనకు ముగ్గురు కుమారులు ఒక కుమార్తె గత నాలుగు దశాబ్దాల కాలంగా వాసవి భవనము తో పాటు దూద్ బౌలిఆర్యవైశ్య సంఘం లో వివిధ పదవులు అలంకరించాడు ఆయన మరణ వార్త తెలుసుకున్న మహిళా మండలి సభ్యులు ఆర్యవైశ్య సంఘం , వాసవి భవనం ట్రస్ట్ సభ్యులు బస్తివాసులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు నివాళులు అర్పించారు శుక్రవారం సాయంత్రం పురాణా పూల్స్ స్మశాన వాటికలో ఆయన అంతక్రియలు నిర్వహించారు.

## టిజిసిఅండ్ సిసి ఆడిటోరియంలో ఇంటరాక్షన్ సెక్షన్‌ను నిర్వహించిన రాష్ట్ర డి.జి.పి. డా. జితేందర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర డి.జి.పి. డా. జితేందర్ శుక్రవారం బంజారహిల్స్‌లోని టిజిసి అండ్ సిసి ఆడిటోరియంలో నగర పోలీసు ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా ఇంటరాక్షన్ సెక్షన్‌ను నిర్వహించారు. ఈ సమావేశంలో నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి,అదనపు కమీషనర్ విక్రంసింగ్ మాన్, నగర ట్రాఫిక్ అదనపు కమీషనర్ పి. విశ్వ ప్రసాద్, జాయింట్ సి.పి. జె. పరిమణ హనా నూతన్, పలువురు డి.సి.పి.లు,అదనపు డి.సి.పి.లు, ఏ.సి.పి.లు, అన్ని విభాగాల నగర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.జి.పి. డా. జితేందర్ ప్రత్యేకంగా నగరంలో పోలీసులు నిర్వహిస్తున్న బందోబస్తు, లా అండ్ ఆర్డర్,పండుగలు ప్రశాంత వాతావరణంలో ముగుస్తుండడంపట్ల ప్రత్యేకంగా నగర పోలీసులు నిర్వహిస్తున్న విధులపట్ల ప్రశంసించారు.

# ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలకు అవకాశం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా “ఇంటింటా ఇన్నోవేటర్” కార్యక్రమానికి శ్రీకారంచుట్టింది. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని,దానిని వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ చక్కని అవకాశంను కల్పించింది. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు నిత్య జీవితంలో ఉపయోగపడే ఆవిష్కరణలకోసం ఇదో మంచి అవకాశం. అందుకోసం దరఖాస్తు చేసుకునేందుకు తగిన విధి విధానాలను తమ వాట్సాప్ ద్వారా పంపించగలరు. ..... ఆవిష్కరణ పేరు,వయస్సు,పాస్ పోర్ట్ సైజు ఫోటో, చిరునామా, మండలం,జిల్లా పేరు,ఆవిష్కరణ పేరు, ఆవిష్కరణను వివరిస్తూ 100 పదాలలో రాసి పంపాలి. ఆవిష్కరణ ఫోటోలు (4),ఆవిష్కరణ వీడియో (2) నిమిషాలు,పోస్టర్లో ఇవ్వబడ్డ క్యూ ఆర్ కోడ్‌ని స్కాన్‌చేసి,వాట్సాప్ నెంబర్ 91+9100678543 ద్వారా పంపించగలరు. 3 ఆగస్టు,2024 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సైన్స్ అధికారి సి. ధర్మేందర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతోనే, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, ఇంటింటా ఇన్నోవేటర్ సెల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గృహిణినుంచి పాఠశాల,కళాశాల స్థాయి విద్యార్థులు,విద్యావేత్తలు,ఆవిష్కరణల నైపుణ్యంగలవారు,ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్,రాష్ట్ర బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శిని,స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లో జిల్లా స్థాయి,రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయిలో పాల్గొన్న విద్యార్థులు,ఇంటింటా ఇన్నోవేటర్‌కు తగిన అర్హులన్నారు. ఇంటింటా ఇన్నోవేటర్‌లో దరఖాస్తు చేసుకోడానికి ఏమైన సమస్యలు,సందేహాలు ఉంటే, జిల్లా సైన్స్ అధికారి సి. ధర్మేందర్‌రావు, సెల్ నెం.7799171299,ఇన్నోవేషన్ మిత్రా వినీత్ సిద్దార్థ సెల్ నెం.8712824996 అనే నెంబర్లను సంప్రదించాలన్నారు.

# బోనాల జాతరకి పార్టీలకు అతీతంగా బ్యానర్లు ఉండాలి

డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; త్వరలో జరగనున్న అమ్మవారి బోనాల జాతర ఉత్సవాల నిర్వాహకులు ఇటీవల భక్తులను ఆహ్వానిస్తూ, పండుగ శుభాకాంక్షలను తెలియజేసే పోస్టర్లను లక్ష్యంగా చేసుకుని కొందరు విధ్వంసానికి పాల్పడ్డారనీ, ప్యారడైజ్ ప్రాంతం మరియు శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయం మధ్య ఉంచిన ఈ పోస్టర్లను గుర్తు తెలియని దుండగులు బలవంతంగా తొలగించి సమీపంలోని డ్రైనేజీ కాలువలోకి విసిరారనీ, కాంగ్రెస్ పార్టీ సనత్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం - బ్లాక్ అధ్యక్షుడు శ్రీ త్రికాల మనోజ్ అన్నారు. పండుగ యొక్క సమాజ స్ఫూర్తిని మరియు భక్తిని పెంపొందించడానికి మేము విశ్వప్రయత్నాలు చేసినప్పటికీ ఈ విచారకరమైన సంఘటన జరిగింది. ఈ పోస్టర్లను తొలగించడం వల్ల ఈ పవిత్రమైన కార్యక్రమాన్ని ఆసక్తిగా ఎదురుచూసే అసంఖ్యాక భక్తుల మనోభావాలను అగౌరవపరచడమే కాకుండా సాంస్కృతిక సామరస్యాన్ని, మత సహనాన్ని పెంపొందించేందుకు సంఘం చేస్తున్న ప్రయత్నాలను దెబ్బతీసిందని అన్నారు. డిసిసి ఉపాధ్యక్షుడు శ్రీ పి ఎల్ క్రిష్ణ మాట్లాడుతూ, ఈ తెలివిలేని విధ్వంసక చర్యకు బాధ్యులను పరిశోధించడానికి, గుర్తించడానికి మరియు పట్టుకోవడానికి.సంఘటనను స్థానిక అధికారులకు నివేదించి తక్షణ చర్యలకై పోలీసులకు, తెలంగాణ విపత్తు నిర్వహణ అధికారులకు ఫిర్యాదు చేశామని చెప్పారు. సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లలో ఈ సంఘటనను రాజకీయం చేయడం ఆందోళనకరం. బిజెపి పార్టీతో సంబంధం ఉన్న వ్యక్తులు ఈ దురదృష్టకర సంఘటనను తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడానికి మరియు సోషల్ మీడియా ట్విట్టర్లో పండుగ మరియు దాని నిర్వాహకుల ప్రతిష్టను దిగజార్చడానికి అవకాశంగా తీసుకున్నారు. ఇటువంటి చర్యల ను ఖండిస్తున్నాము. ఇటువంటివి వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం మానుకోవాలని, అమ్మవారి ఉత్సవాలను విజయవంతంగా మరియు సామరస్యపూర్వకంగా నిర్వహించాలనే మా నిబద్ధతలో మేము స్థిరంగా ఉంటాము అని పి ఎల్ క్రిష్ణ అన్నారు.

# మీరు తెలుసుకోవలసిన పాలిసిస్టిక్ ఓవరీ యొక్క 5 హెచ్చరిక సంకేతాలు

**• డాక్టర్ అక్కిరాజు త్రివేణి, కన్సల్టెంట్ -అబ్‌స్టెట్రిక్స్ గైనకాలజీ, లాపరోస్కోపీ, ఫెర్టిలిటీ హైరిస్క్‌ప్రెగ్నెన్సీ, రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్, హెబ్బాల్**



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : డాక్టర్ అక్కిరాజు త్రివేణి, కన్సల్టెంట్ -అబ్‌స్టెట్రిక్స్ గైనకాలజీ, లాపరోస్కోపీ, ఫెర్టిలిటీ హైరిస్క్ ప్రెగ్నెన్సీ, రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్, హెబ్బాల్,బెంగళూరు మీశరీరం చేసే నిశ్శబ్ద హెచ్చరిక సంకేతాల గురించి మీకు తెలుసా? ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది మహిళలను ప్రభావితం చేసే ఒక సాధారణ ఎండోక్రైన్ రుగ్మత, పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీఓఎస్). అయినప్పటికీ చాలామంది దాని సూక్ష్మ ముందస్తు హెచ్చరిక సంకేతాలను తెలుసుకోలేని కారణంగా సమస్య బారినపడుతున్నారు . ఈ సంకేతాలను ముందుగా గుర్తించడం ద్వారా పరిస్థితిని నిర్వహించడం, జీవననాణ్యతను మెరుగు పరచుకోవటంలో గణనీయమైన మార్పు కలుగుతుంది. ఇక్కడ, మేము ప్రతి స్త్రీ తెలుసుకోవలసిన పీసీఓఎస్ యొక్క ఐదు కీలక ముందస్తుహెచ్చరిక సంకేతాలను వెల్లడి చేస్తున్నాము. సక్రమంగారాని బహిష్టులు : పీసీఓఎస్ యొక్క సాధారణ సంకేతాలలో ఒకటి, బహిష్టులు సరిగారాకపోవటం. పీసీఓఎస్ ఉన్న స్త్రీలు తరచుగా పీరియడ్స్ తప్పిపోవడం, సక్రమంగా అవి రాకపోవటం లేదా ఎక్కువకాలం పీరియడ్స్‌ను ఎదుర్కోవాల్సి రావటం చూస్తారు. ఈ క్రమరాహిత్యం తరచుగా సాధారణ అండోత్సర్గ ప్రక్రియలో జోక్యం చేసుకునే హార్మోన్ల సమతుల్యత లోపించడం ఒకకారణంగా ఉంటుంది. బహిష్టులు సరిగారాకుండా ఉన్న ఎడల డాక్టర్‌ను సంప్రదిస్తే సమస్యను ముందుగా గుర్తించడం, తద్వారా సకాలంలో చికిత్స అందించటం సాధ్యమవుతుంది. దానితో పాటుగా వంధ్యత్వం ఎండోమెట్రియల్ క్యాన్సర్ వంటి సమస్యల ప్రమాదాన్ని సైతం తగ్గిస్తుంది. హిర్సుటిజం: ముఖ్యంగా ముఖం, ఛాతీ, వీపు, పొత్తికడుపుపై అధికజుట్టు పెరుగుదల (హిర్సుటిజం), పీసీఓఎస్ యొక్క మరొక ప్రారంభ సంకేతం. ఈ పరిస్థితి పీసీఓఎస్ ( ఎన్ఐహెచ్ ) ఉన్న స్త్రీలలో సుమారు 70-80% మందిని ప్రభావితం చేస్తుంది. శరీరంలోని ఆండ్రోజెన్ (పురుష హార్మోన్లు) స్థాయిలు పెరగడం వల హెంట్రుకలు అధికంగా పెరుగుతాయి. హిర్సుటిజమ్‌కు ముందుగా నేచికిత్స అందించటం వల్ల దానితో సంబంధం ఉన్న సౌందర్య, మానసిక ప్రభావాలను సైతం నిర్వహించడంలో సహాయపడుతుంది. మొటిమలు, జిడ్డుచర్మం : తరచుగా మొటిమలు, జిడ్డు చర్మంకూడా పీసీఓఎస్‌ని సూచిస్తాయి. ఈ చర్మ సమస్యలు, హార్మోన్ల అసమతుల్యత వల్ల హిర్సుటిజానికి దారితీస్తాయి. అధిక ఆండ్రోజెన్ స్థాయిలు సేబాషియస్ గ్రంథులను ప్రేరేపిస్తాయి, ఇది చర్మంపె జిడ్డు ఉత్పత్తి చేయటంతో పాటుగా మొటిమలను పెంచుతుంది. మొటిమలకు ముందుగానే చికిత్స చేయడం చర్మ ఆరోగ్యాన్ని మెరుగు పరచటం మాత్రమేకాదు, కానీ పీసీఓఎస్ నిర్ధారణలో కీలకమైన దశగా కూడా నిలుస్తుంది. బరువు పెరగడం, బరువు తగ్గడంలో ఇబ్బంది : ఇది కూడా పీసీఓఎస్ యొక్క ముఖ్యమైన సూచికలో ఒకటి. పీసీఓఎస్ ఉన్న చాలా మంది మహిళలు ఇన్సులిన్ నిరోధకతను అనుభవిస్తారు, ఇది బరువు పెరగడానికి, ముఖ్యంగా పొత్తికడుపు చుట్టూ కొవ్వు పెరగటానికి కారణమవుతుంది. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఒబెసిటీ చేసిన సమగ్ర సమీక్షలో పీసీఓఎస్ ఉన్న మహిళల్లో 38-88% మంది అధికబరువు లేదా ఊబకాయం కలిగి ఉన్నారని వెల్లడించింది. ఇన్సులిన్ నిరోధక సమస్యకు ముందుగానే చికిత్స అందించకపోతే టైప్ 2 డయాబెటిస్, కార్డియోవాస్కులర్ సమస్యలకు దారితీయవచ్చు . అందువల్ల, బరువు మార్పులను గుర్తించడం వైద్య సలహా తీసుకోవడం పీసీఓఎస్, దాని సంబంధిత ప్రమాదాలను నియంత్రించడంలో సహాయపడుతుంది. జుట్టు పల్చబడటం: ఆండ్రోజెనిక్ అలోపేసియాగా చెప్పబడే తలపై జుట్టు పల్చబడటం, జుట్టురాలడం పీసీఓఎస్ యొక్క మరొక లక్షణం. హిర్సుటిజం, మొటిమలకు కారణమయ్యే అదే అధిక ఆండ్రోజెన్ స్థాయిల నుండి ఈ పరిస్థితి ఏర్పడుతుంది. ముందుగానే సమస్యను గుర్తించి చికిత్స అందించటం ద్వారా జుట్టురాలడాన్ని తగ్గించటంతోపాటుగా పురోగతిని నిరోధించడం సాధ్యమవుతుంది. పీసీఓఎస్ యొక్క ముందస్తు హెచ్చరిక సంకేతాలను అర్థం చేసుకోవడం వల్ల సకాలంలో రోగ నిర్ధారణ చేయటంతో పాటుగా మెరుగ్గా సమస్యను పరిష్కరించవచ్చు. మీరు ఈలక్షణాలలో దేనినైనా గమనించినట్లయితే, ముందుగానే డాక్టర్ దగ్గరకు వెళ్లి పరీక్షలు చేయించుకోవటంతో పాటుగా తగిన చికిత్స తీసుకోవడం చాలా అవసరం. మెరుగైన సమాచారం పొందటం, చురుకుగా ఉండటం ద్వారా, మహిళలు తమ ఆరోగ్య ఫలితాలను మెరుగుపరుచుకోవడంతోపాటుగా జీవననాణ్యతను సైతం గణనీయంగా మెరుగుపరుచుకోవచ్చు. సకాలంలో వైద్య చికిత్స పొందటానికి పీసీఓఎస్ యొక్క ముందస్తు హెచ్చరిక సంకేతాల గురించి తెలుసుకోవడం చాలాముఖ్యం. బహిష్టులు సరిగారాక పోవటం, అవాంఛిత రోమాల పెరుగుదల, మొటిమలు, జిడ్డుతోకూడిన చర్మం, బరువు పెరగడం, బరువు తగ్గడంలో ఇబ్బంది, జుట్టు పల్చబడడం వంటి ముఖ్య సూచికలు విస్మరించకూడదు. సరైన అవగాహన, వైద్య మార్గదర్శకత్వంతో, పీసీఓఎస్ దాని సమస్యలను నిర్వహించడం, సులభం. అదిమాత్రమే ప్రపంచవ్యాప్తంగా మహిళలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్ధారిస్తుంది.

## జిల్లాలో బాల కార్మికుల బిక్షాటన చేస్తున్న వీధి బాలలను గుర్తించి బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలి-అదనపు కలెక్టర్ వెంకటాచారి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా బాల కార్మికులకు,బిక్షాటన చేస్తున్న వీధి బాలలను గుర్తించి వారికి తగిన ఆశ్రయం కల్పించి,వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు సంబంధిత అధికారులందరు సమన్వయంగా పనిచేయాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టరు రెవెన్యూ ఈ. వెంకటాచారి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్-10 సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి,ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలాంటి ఆశ్రయం,నిరాధారణకు లోనైనా పిల్లలను,వృద్ధులను గుర్తించి, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలన్నారు. రెస్క్యూ సిబ్బంది వృత్తిపరమైన,వ్యక్తిగతమైన బాధ్యతగా శ్రద్ధతో పనిచేసి,పిల్లల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. హైదరాబాద్ జిల్లాలో వీధి బాలలు,వీక్షణను చేస్తున్న వారు లేకుండా కృషిచేసి,మంచి సమాజాన్ని నిర్మించేందుకు కంకణబద్ధులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టరు వెంకటాచారి ప్రత్యేకంగా రూపొందించిన ఆపరేషన్ ముస్కాన్-10 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్‌రావు ప్రసంగిస్తూ ఈ సంవత్సరం చేపడుతున్న ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా ఇప్పటికే 89 మంది బాల కార్మికులను ,వీధి బాలలను,బిచ్చం అడుక్కుంటున్న వారిని సంరక్షించి,వారికి తగిన ఆశ్రయం కల్పించడం జరిగిందన్నారు. హైదరాబాద్ జిల్లాలో బాల కార్మికులు, బిక్షాటన చేస్తున్న 18 సంవత్సరాలలపు పిల్లల సంరక్షణకోసం టోల్ ఫ్రీ నెం.1098 ను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్‌రావు, జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి డా. జె. వెంకటి,డి.ఈ.ఓ. ఆర్. రోహిణి, ఏ.సి.పి. ఆంజనేయులు, కార్మిక శాఖ అసిస్టెంట్ కమీషనర్ జాన్సన్, డి.సి.పి.ఓ. శ్రీనివాస్,హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో మహిపాల్,పలువురు ఇన్‌స్పెక్టర్లు, కార్మిక శాఖ అధికారులు,రెవెన్యూ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్‌లోని శ్రీఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతరకు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాట్లు-నార్త్ జోన్ డి.సి.పి. ఎస్. రాశ్మి పెరుమల్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జూలై,21,24వ తేదిన జరిగే చారిత్రాత్మకమైన సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతరను పురస్కరించుకుని ఈనెల 21,22వ తేదిల్లో జరిగే జాతరకు లక్షలాదిమంది భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు నార్త్ జోన్ డి.సి.పి. ఎస్. రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈ జాతర ఉత్సవానికి సుమారు 10లక్షల మేరకు భక్తులు తరలివస్తున్నాయని,రెండు రోజులపాటు కొనసాగే జాతరకు తమ పోలీసులు పూర్తి భద్రత చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని,నగర పోలీస్ శాఖ తరపున ,అదనపు పోలీసు బలగాల సహాయంతో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు భక్తులందరు అమ్మవారిని దర్శించుకునేందుకు ఏలాంటి ఆటంకాలు జరుగకుండా పూర్తి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధానంగా స్టేజ్ నిర్వాహకులు,రూట్ బందోబస్తు,భద్రత సిబ్బంది అంతా కల్సి ప్రశాంత వాతావరణంలో బోనాలు ఉత్సవాల సంబరాలు ముగిసేందుకు తమవంతు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే శివ సత్తులు,జోగినిలు బాటా జంక్షన్‌వద్ద మధ్యాహ్నం 1.30 గంటలనుంచి 4.00 గంటలవరకు వీరికి నేరుగా వెళ్ళేందుకు తగిన సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ప్రతి బోనంను తీసుకువచ్చేవారు క్యూ లైన్‌లోవచ్చి అమ్మవారిని దర్శించుకునేవిధంగా తగిన ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు మొత్తం ఆరు క్యూ లైన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు,రెండు క్యూ లైన్లు జనరల్ పబ్లిక్‌కుకాగా, మరో రెండు బోనాలను ఏత్తుకున్న వారికి, మరో రెండు క్యూ లైన్లు ఆలయ కమిటీవారు ప్రత్యేకంగా జారీచేసిన పాస్‌లవారికి క్యూలైన్‌ద్వారా అమ్మవారిని దర్శించుకునేందుకు తగిన ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. అమ్మవారి దేవాలయ ప్రాంగణం పరిసరాలచుట్టూ సుమారు 100 సి.సి. టి.వి.లను ఏర్పాటు చేశామని, ఈ టి.వి.లు అన్ని ప్రధాన రూట్‌లను,బోనాల ఊరేగింపు,దేవాలయం పరిసరాలను,దేవాలయ ప్రాంగణంచుట్టూ కవర్ చేయబడుతుందన్నారు. అమ్మవారికి సమర్పించే ఫలహార బండ్ల ఊరేగింపు నిర్వాహకులు జూలై,22వ తేది మధ్యాహ్నం 12.00 గంటలలోపు ఊరేగింపు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. బోనాల జాతర ఉత్సవాల్లో క్రైమ్ పోలీసులు, షీ టీమ్,టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు దేవాలయ పరిసరాల్లో అందుబాటులో ఉండి, అమ్మవారి జాతర ఊరేగింపును పర్యవేక్షిస్తుంటారని, పిక్ పాకెట్లపట్ల భక్తులు అప్రమత్తంగా ఉండాలని, ఇళ్ళల్లోకి ప్రవేశించి దొంగతనాలకు దొంగలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. దేవాలయ పరిసరాల్లో లౌడ్ స్పీకర్లను ఏర్పాటు చేసి,భక్తులకు సంబంధించిన సమాచారాన్ని తెలియజేసేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు,పలు ప్రాంతాల్లో తాగునీటి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, టాయిలెట్స్ సదుపాయంకూడ ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.